
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 04, ఏప్రిల్ 2025 16 పేజీలు



# అకాల వర్షం.. అపార నష్టం

చెట్లు కూలడంతో రెండు ఇండ్లు ధ్వంసం

అకాల వర్షానికి రాలిన మామిడికాయలు

గాలి దుమారం, వర్షానికి కూలిన కరెంటు స్తంభాలు

వర్షంతో పాటు రాళ్లు పడడంతో ధ్వంసమైన వరిపొలాలు

9వ పేజీలో..




# పోరుకు సిద్ధమవుతున్న.. బీసీలు

42శాతం రిజర్వేషన్ల అమలుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సమాయత్తం

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు నిర్ణయం

కాంగ్రెస్ హామీతో కదులుతున్న బీసీలు

నోరు మెదపని రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సుదీర్ఘకాలం పోరు సాగించారు. రాష్ట్రంలో పరిపాలన సాగించిన ప్రతి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. అన్ని పార్టీలలోని బీసీలంతా ఏకమై ఐక్యంగా ఉద్యమించారు. ఎన్నికల్లో రాజకీయ పక్షాలు బీసీలను ఉపయోగించుకుంటున్నారు తప్ప విద్య, ఉద్యోగాలలో రావలసిన వాటా రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆందోళనలు చేపట్టి ఐక్యత రాగాన్ని వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఏ మేరకు ఒత్తిడి తేవాలో ఆ మేరకు తెచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ కులగనన చేస్తామని బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపట్టింది.

రెండు దఫాలుగా కులగనన చేసి రాష్ట్రంలో బీసీల శాతాన్ని బహిర్గతం చేసింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం కూడా తెలిపింది. దీంతో ఇచ్చిన మాట తెలుపుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయగా బీసీలంతా హర్షం వ్యక్తం చేశారు. సంబరాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే బీసీలు కేంద్ర ప్రభుత్వంపై మరో పోరుకు సిద్ధమవుతున్నారు. బీసీలకు విద్య ఉద్యోగాలలో 42!! రిజర్వేషన్ అమలు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య కుదుర్చుకునేందుకు ఈనెల 2న ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు బిసి అగ్ర నేతలు బీసీ పోరు గర్జన ధర్నా

2లో..





2వ పేజీలో..

# శాశ్వత పనులు చేస్తే.. చరిత్రలో నిలుస్తాం

హుజూర్‌నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ప్రజలకు ఉపయోగపడే శాశ్వత పనులను చేపడితే చరిత్రలో నిలిచిపోతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాదులోని జల సౌధ లో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల్లోని జరుగుతున్న అభివృద్ధి పనులపై గురువారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ హౌసింగ్ తదితర శాఖల ఉన్నతాధికారులతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై

ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్

అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

వచ్చే ఖరీఫ్ సీజన్ కి లిఫ్టులను సిద్ధం చేయాలని ఆదేశం

రహదారుల వెడల్పులపై రాజీ ప్రసక్తే లేదు

అగ్రికల్చర్ యూనివర్సిటీకి వంద ఎకరాలు స్థలాన్ని సేకరించాలని ఆదేశం

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే చెందాలి

తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నాణ్యతా ప్రమాణాలతో చెక్ డ్యామ్ లను నిర్మించాలి

ప్రతినెల అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశాలు

# ప్రజారోగ్యంతో.. చెలగాటం

భువనగిరి, ప్రభాతవార్త : కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో త్రాగే మంచినీళ్ళు, పాలతో పాటు చివరకు ఐస్ముక్కలు తయారు చేసే వరకు కల్తీ వస్తువులను తయారు చేస్తూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. వీటిని నియంత్రించాల్సి న అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందున్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వేసవి సీజన్ ప్రారంభం కావడంతో

-హోటళ్ళు, రెస్టారెంట్‌లపై కరువైన అధికారుల నిఘా

-జోరుగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు

-గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం



2లో..

# పోరుకు సిద్ధమవుతున్న బీసీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రిజర్వేషన్లు పెంచకుంటే కేంద్ర ప్రభుత్వము గద్దె దిగాల్సిందేనని ముఖ్యమంత్రి అన్నారు. రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోతే మరో యుద్ధానికి బీసీలంతా సిద్ధం కావాలని అండగా నేనుంటానని ముఖ్యమంత్రి బీసీలకు హామీ ఇచ్చారు. దీంతో పోరుకు సిద్ధమవుతున్నారు. సుదీర్ఘ పోరాటం తర్వాత శాసనసభ ఆమోదించిన తర్వాత కేంద్ర ప్రభుత్వము రిజర్వేషన్లు పెంచుకుంటే ఊరుకునే సమస్య లేదని బీసీలు ముక్తకంఠంతో అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిజర్వేషన్లు పెంచకుంటే, సహకరించకపోతే గద్దె దిగాల్సిందేనని గ్రామాల్లో గద్దెలు కూల్చాల్సిందేనని నినాదంతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలు మరో పోరాటానికి సమాయత్తమవుతున్నారు. అంతేకాకుండా 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను బిజెపి ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చిందని బీసీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కులగనన చేపట్టారు. రిజర్వేషన్లు అమలుకు శాసనసభ ఆమోదించింది. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయడం లేదని బీసీ నేతలు అంటున్నారు. ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలుకు అనుమతిస్తే చాలని అభిప్రాయపడుతున్నారు. రిజర్వేషన్లు అమలుకు బీసీలు చేస్తున్న పోరుకు భారత రాష్ట్రపతి నాయకులు ఢిల్లీకి రాకపోవడం మద్దతు తెలపకపోవడం పట్ల విమర్శలు గుప్పిస్తున్నారు. శాసనసభలో తాము కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము కూడా కలిసి వస్తామని హామీ ఇచ్చి వెనకడుగు వేశారని ఆరోపిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బాధ్యత ప్రధానమంత్రి మోడీ తీసుకోకపోతే వివిధ పార్టీలలోని బీసీలంతా దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొంది స్తున్నారు. రాష్ట్రంలోని బిజెపి నాయకులు కూడా వెనకడుగు వేయటం రిజర్వేషన్ల అమలుకు సహకరించకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలుకు అనుమతి ఇప్పించకపోతే 42!! రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరు సాగిస్తామని బీసీ నేతలు అంటున్నారు. పలు పార్టీల నేతలు బీసీల ఆందోళనకు మద్దతు ప్రకటించినప్పటికీ బిజెపి నేతలు మాత్రం ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు నిలబడాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి. కేంద్ర ప్రభుత్వ ము ఈ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే బీసీలు ఆందోళన ప్రారంభించడం ఖాయం. త్వరలో వరుస ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, సహకార సంఘాల ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ లోపే బీసీల రిజర్వేషన్లు అమలు జరిగితే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కుతుందని రాజకీయ పదవులను చేపట్టవచ్చని బీసీలు ఆరాటపడుతున్నారు.

ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలుకు అనుమతి తీసుకోనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ పార్టీల్లోని బీసీ నేతలంతా ఐక్య కార్యాచరణ రూపొందించి ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం తప్పితే తర్వాత సాధించలేమని ఉద్దేశంతో బీసీ నేతలు ఉన్నారు. శాసనసభలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించకపోతే తప్పదని బీసీ నాయకులు అంటున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ నాయకులు, బీసీ నేతలకు మద్దతు ప్రకటిస్తున్నారు.

వెనకాల మేమున్నాం పదండి ముందుకంటూ బీసీలను ప్రోత్సహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీ లు , యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పురపాలక సంఘాలు ఉన్నాయి.

అదేవిధంగా నల్గొండ జిల్లాలో 31 మండలాలు సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. మండలానికి ఒక జడ్పిటిసి ఎన్నిక కావలసి ఉంది. అదేవిధంగా నల్గొండ జిల్లాలో 350 ఎంపీటీసీలు సూర్యాపేట జిల్లాలో 235 ఎంపీటీసీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటన్నిటికీ జూన్ మాసంలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండటంతో ఈ లోపు రిజర్వేషన్ల ను అమలు జరిగేలా చూసుకొని ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని చాటుకునేందుకు వివిధ పార్టీల్లోని బీసీ నేతలు ఆరాటపడుతున్నారు.

రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు నోరు మెదపడం లేదని బీసీ నేతలు అంటున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వము రిజర్వేషన్ల అమలులో భాగంగా అనుమతి విషయమై ఏమి చేయనుందో వేచి చూడాలి.

# ప్రజారోగ్యంతో చెలగాటం

**(మొదటి పేజీ తరువాయి..)**

శీతల పానీయాలు, పండ్ల రసాలు తయారు చేసే కేంద్రాల వద్ద దర్జాగా కల్తీ పదార్థాలను వినియోగిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. దబాల్లో రెస్టారెంట్లపై నిఘా లోపించడంతో కల్తీ నూనె ఇతర నిత్యావసర సరుకులను వినియోగిస్తున్నారు. యూరియాతో పాలు, ఇనుప రస పౌడర్తో టీపొడి, ఇటుకపొడితో కారం, బట్టల సోడాతో చెక్కెర, మెటానిల్తో పసుపు పొడర్, జంతువుల కొవ్వుతో వంట నూనెలు, నాసిరకం వస్తువులతో అల్లం, వెల్లుల్లి పేస్ట్ డూప్లికేట్ ఇంజన్ ఆయిల్స్ తో సర్వం నిత్యావసర సరుకులు కల్తీ అవుతు న్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నా ... కల్తీ సరుకుల తయారు చేసే అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఏది కల్తీనో, ఏది అసలిదో గుర్తుపట్టలేని తరహాలో నాణ్యత ప్రమాణాలు కలిగిన బ్రాండెడ్ సరుకులను తలపించే తరహాలో ప్యాకెట్లను తయారు చేసి కల్తీ వస్తువులను జోరుగా విక్రయిస్తున్నారు.

**-నాణ్యత గాలికి ..**

నిప్పుల కొలిమిగా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు శీతన పానియాల కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే అసలు సమస్య, కల్తీ వ్యవహారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఐస్ను తయారు చేయడానికి ఉపయోగించే నీరును సైతం శుభ్రం చేయకుండానే వినియోగిస్తున్నారు. పాచిపట్టిన పైపుల్లో నీరు, తుప్పు పట్టిన నీరు, యేండ్ల తరబడి నుంచి శుభ్రం చేయని యంత్రాల ద్వారా తయారు చేస్తున్న ఐస్, ఆరోగ్యపరంగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అప్పటికప్పుడు కాస్తంత చల్లదనం నుంచి కానీ, దీర్ఘకాలికంగా అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. ఇంతటి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నా ఐస్ కంపెనీలతో పాటు శీతల పానీయాలు, జ్యూస్లను తయారు చేసే సందర్భంలో కల్తీ పదార్థాలను కలుపుతూ కొంతమంది వ్యాపారస్తులు అందిన కాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు.

**-అధికారుల ఉదాసీనత**

ప్రజారోగ్యం, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాల్సిన అధికార యంత్రాంగం ఉదాశీనంగా వ్యవహరిస్తుండడంతో కల్తీ పాల వ్యాపారం యాదాద్రి జిల్లాలో జోరుగా కొనసాగుతుంది. గతంలో అనేకచోట్ల కల్తీ పాలను అమ్ముతూ పట్టుబడిన వ్యక్తినే తిరిగి కల్తీపాలు తయారు చేస్తూ అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు జిల్లాలో తరుచూ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూధాన్పోచంపల్లి మండలం భీమనపల్లి, కనుముక్కల గ్రామంలో కల్తీపాలను తయారు చేస్తూ రెడ్హ్యాండెడ్గా దొరికిపోయిన సంఘటనలు ఉన్నాయి. నిత్యం కల్తీ సరుకులను అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ అటు అందిన కాడికి జేబులకు చిల్లులు పెడుతూ, ఇటు అధికారులను బురిడి కొట్టిస్తున్న వ్యాపారస్తులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# శాశ్వత పనులు చేస్తే.. చరిత్రలో నిలుస్తాం..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పనుల పట్ల అశ్రద్ధ వహించే అధికారులు ఉంటే వారిని వెంటనే బదిలీ చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని కోదాడ నియోజక వర్గాల పరిధిలో ని 8 ఎత్తిపోతల పథకాల పనులు పూర్తిచేసి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నాటికి అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని ముక్త్యాల్ కెనాల్ బ్రాంచ్, జవహర్ జాన్ పహాడ్, బెట్టతండా,,నక్కగూడెం లిఫ్టపై కోదాడ నియోజకవర్గం లోని రాజీవ్ గాంధీ రెడ్లకుంట, ఉత్తమ్ పద్మావతి తో పాటు ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్న తీరును అధికారులతో చర్చించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టాలంటే ఈ మూడు నెలలే సరైన సమయమని అన్నారు. రైతులంతా పంటలన్నీ కోయడంతో భూములన్నీ ఖాళీ ఉన్నాయని ఇప్పుడు పనులు చేయటానికి ఎలాంటి ఆటంకాలు ఉండవని అధికారులకు ఆయన సూచించారు. లిఫ్ట్ నిర్మాణం పనులు ఇప్పటికే చాలా ఆలస్యమైందని భూ సేకరణ పూర్తి కాకపోవడం వలన పనులు ఆలస్యమైతున్నాయని కాంట్రాక్టర్లు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువచ్చారు. లిఫ్ట్ లకు సంబంధించిన పైపులు వెళ్లే భూములలో ఎప్పుడో భూసేకరణ చేశామని కేవలం రైతులకు నష్టపరిహారం చెల్లించడమే ఉందని రైతులు మాత్రం పైప్ లైన్ వేసుకునేందుకు అనుమతిచ్చారని హుజూర్నగర్, కోదాడు ఆర్డీవోలు మంత్రికి వివరించారు పైప్ లైన్ వేసుకునేందుకు వారు ఎలాంటి అడ్డంకులు చెప్పరని పనులు ప్రారంభిం చవచ్చునని వారు తెలిపారు. శాశ్వతంగా నిలిచిపోయేలా లిఫ్ట్ చెక్ డ్యాం నిర్మాణాలు చేపట్టాలనీ.. గతంలో కట్టిన చెక్ డ్యాం లు కొట్టుకు పోయాయని అలా కాకుండా పటిష్టంగా చెక్ డ్యాములను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే కొన్ని ఎన్ఎస్పి కాలువ బ్రిడ్జ్ లు కూలిపోయే దశలో ఉన్నాయని వాటిని వెంటనే అవసరమైన ప్రతిపాదనలను తనకు అందిస్తే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. పంచాయతీరాజ్ ఆర్!!బి రోడ్లన్నీ ఇరుకుగా ఉన్నాయని తెలిపారు . రోడ్ల వెంట ఉన్న రైతులు ఆక్రమించారని, రోడ్డు విస్తీర్ణం ఎంతవరకు ఉందో అంతవరకు రోడ్డు వేయాలని, రోడ్ల నిర్మాణాల విషయంలో రాజీ ప్రసక్తి లేదని అధికారులకు తేల్చి చెప్పారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో చెరువులను ఆక్రమించారని వాటిని వెంటనే గుర్తించి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. మేళ్లచెరువు ఎన్ఎస్పి కాలు పై ఉన్న మూడు బ్రిడ్జిలు కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే వాటికి ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఇరిగేషన్ ఈఈ ను మంత్రి ఆదేశించారు. మూసి నదిపై లిఫ్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు మంత్రిని కోరగా దానిని పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రైతులకు మేలు జరిగే ప్రాంతాలను గుర్తించి లిఫ్టులు వేసి పైపులైన్ ద్వారా రైతులకు అందించాలని సూచించారు.కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో నిర్మించాల్సిన వ్యవసాయ కళాశాల జవహార్ నవోదయ విద్యాలయాల కోసం తగిన స్థలాలను గుర్తించాలన్నారు. వ్యవసాయ కళాశాల కోసం 100 ఎకరాలు, నవోదయ విద్యాలయం కోసం 25 ఎకరాలు అవసరమని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రతిష్టాత్మకమైనవిగా పేర్కొంటూ, ప్రభుత్వ భూమి, సాగునీటి శాఖ భూమి లేదా ఇతర అనుకూల భూములను వారం రోజుల్లో గుర్తించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రతి రేషన్ కార్డుదారుడికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన పథకం గురించి ప్రజల్లో అవగాహన పెంచాలని నాయకులను కోరారు. ఇది విప్లవాత్మకమైన పథకమని పేర్కొంటూ, రాష్ట్ర జనాభాలో సుమారు 84 శాతం అయిన 3 కోట్ల మందికి భద్రతా ఆహారాన్ని అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. అన్ని అర్హులైన వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి పంట సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో, ఎక్కువ ప్రాంతాలకు నీటిని అందించగలగాలనే లక్ష్యంతో అత్యవసరంగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఇరిగేషన్ ఇరిగేషన్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇరిగేషన్ సీఈ అనిల్ కుమార్ ,ఈఈ రామ్ కిషోర్, సత్యనారాయణ, ఎస్సీ రమేష్ కుమార్, ఎస్ ఈ శివధర్మతేజ, ఆర్ అండ్ బి ఎస్సీ వెంకటేశ్వరరావు, ఈఈ లు రమేష్, పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్సీ శ్రీనివాసరావు, ఈఈ వెంకటయ్య, ఆర్టీసీ ఆర్ఎం కొంతం జాన్ రెడ్డి తోపాటు వివిధ శాఖలకు చెందిన పలువురు జిల్లా మండల స్థాయి అధికారులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తో పాటు హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం లోని పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

భువనగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవితం ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, వారు అతి పేద కుటుంబం నుండి రైతాంగ సాయుధ పోరాటానికి నైజాం ప్రభుత్వంలో ముందుండి పోరాడారని, వారి పోరాటాన్ని నేటి తరానికి తెలియజేసి వారి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే ఎంత అపజయాన్ని అయిన సాధించవచ్చునన్నారు .జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో నైజాం ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటంలో నిలిచారన్నారు. స్వాతంత్రం రావడానికి జరిగిన ఎన్నో పోరాటాలకు ఆయన బాధ్యత వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, స్టేట్ టిజిఏసీ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి , కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# యువతేజం మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్.ఐ. మునుగోటి రవీందర్

**కట్టంగూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ కోరారు. మెగా జాబ్ మేళా విజయవంతం కోసం గురువారం మండల కేంద్రంలోని ఈదులూరు రోడ్డులో స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లో పర్యటించి జాబ్ మేళా గూర్చి ముమ్మర ప్రచారం చేపట్టడంతో పాటు పలు వాహనాలకు ఇందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా పోలీస్ శాఖను పలు సామాజిక అంశాలలో కూడా భాగస్వామ్యం చేస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యువత ఉపాధి లేక పెడదారి పట్టకుండా ఉండేందుకుగాను ఖిమిషన్ పరివర్తన యువతేజంఖి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీన నల్లగొండలో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. టెన్త్, ఇంటర్,డిగ్రీ,పీజీ తదితర విద్యా అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఉపాధి కల్పించేందుకుగాను ఈ మేళాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్



మేళాలో వందకు పైగా వివిధ రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 2500 మంది వరకు ఉద్యోగ అవకాశాలను కల్పించే అవకాశం ఉందన్నారు. మండల పరిధిలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ఆసక్తిగల యువతీ యువకులు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న వారిని ఈనెల ఐదో తేదీన జిల్లా కేంద్రానికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. మండలంలోని ఆసక్తి గల యువత 8712670197 సెల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అఫ్జల్, పోలీస్ సిబ్బంది మునాస సత్యనారాయణ, గ్రామ పోలీసు అధికారి బండారు సతీష్, శంకర్, సిరికొండ శీను తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది : జానా, జై వీర్

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 3:*



నిరుపేదలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డిలు అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధి లోని అనుముల కేవీ కాలనీకి సంబంధించిన 1034 మంది లబ్ది దారులకు నివాస గృహ హక్కు పత్రాలను అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అనేక ఇందిరమ్మ ఇల్లు నిర్మించామని పది సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో పేదలకు ఇల్లు ఇవ్వడంలో విఫలమైందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇకనుండి ఇందిరమ్మ ఇల్లు హక్కుపత్రాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అనుమల మండల వ్యాప్తంగా సుమారు 3500 మంది లబ్ధిదారులకు రుణ విముక్తి కలుగునుదని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ హక్కు పత్రాలను పొంది తమ ఆర్థిక అవసరాలకు బ్యాంకుల నుండి రుణాలు పొందవచ్చు అని సూచించారు. గత ప్రభుత్వాలు నిరుపేదల ఆర్థిక అవసరాలను తీర్చలేకపోయాయని నిరుపేదల సంక్షేమమే లక్ష ్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్ణాటీ లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి , తహసిల్దార్ రఘు, గ్రామ పెద్దలు కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్ర రెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, చెరుకూరి సుబ్రహ్మణ్యం, జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, చెరుకూరి కిరణ్ కుమార్, కుందూరు శ్యామ్, ప్రసాద్ నాయక్, నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, మిట్టపల్లి వాసులు, వెంపటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, తక్కలపల్లి ఎల్లమ్మ సైదులు, చెరుపల్లి ముత్యాలు, మజార్ , నెర్మటీ వెంకటరెడ్డి, పాండు నాయక్, రవి, రంజిత్, పెద్ద రామ నరసయ్య, మధుసూదన్, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### డీసీఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి

*ఏప్రిల్ 3 ప్రభాతవార్త తిప్పర్తి*



డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ బొల్లవెంకట్ రెడ్డి. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ .డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. డి సి ఓపాత్యా నాయక్. గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి విక్రయించుకోవాలని అన్నారు ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు ఏ గ్రేడ్ ధాన్యానికి కింటాకు రూ 23 20 బి గ్రేడ్ ధాన్యానికి అయితే రూ 2300 చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు మధ్య దళారులకు అమ్మకుండా ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో. తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదురి శ్రీనివాస్ రెడ్డి. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్ రెడ్డి. కొండల్. బొల్లెద్దు అంబేద్కర్. కిన్నరఅంజయ్య. రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రామాలయ ధ్వజస్తంభ ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త,ఏప్రిల్ 3:*



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుమలా లో సీతారామాంజనేయ స్వామి దేవస్థాన ధ్వజస్తంభ ప్రతిష్ట గురువారం భార్య తరలి వచ్చిన భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పూజారుల ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం కు సంబంధించిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జె ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి సొంత ఊరు అనుముల కావడంతో వారి కుటుంబ సమేతంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జానతోపాటు ఎమ్మెల్యే జేవిరెడ్డి కూడా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సొంత ఊరు కావడంతో ప్రతి ఒక్కరిని యోగక్షేమాలు అడుగుతూ అదేవిధంగా గ్రామస్తులను కూడా పరామర్శించారు. ప్రతిష్ట కార్యక్రమంలో కర్ణాటీ లింగారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, కాకునూరీ నారాయణ గౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చింతల చంద్రరెడ్డి, పిల్లి ఆంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చెరుకూరి కిరణ్ కుమార్, నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, మిట్టపల్లి వాసులు, సైదులు, మధు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 3** మండలంలోని ఊట్కూరు గ్రామ పంచాయతీ లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే గురువారం రైతు వేదికలో ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్, అంకత్ సత్యం, ఏపీఎం ఏ లక్షీ ్మనారాయణ , మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, కృష్ణయ్యవిధ గ్రామా జిల్లా పిఎసిఎస్ డైరెక్టర్ క్దేస బోయిన జానయ్య, చరక శ్రీను నందికొండ మటారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని వైద్య పట్టా పొందిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీస్ లో చేరి ప్రజలకు సేవ చేయాలి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 3** గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థుల కాన్వకేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంబిబిఎస్ డిగ్రీ కాదని, మనుషుల ప్రాణాలను నేరుగా నిలబెట్టగలిగే ఆయుధమన్నారు. అలాంటి వైద్య వృత్తిని పూర్తిచేసిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులో చేరి పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఎంతోమంది వైద్యులు పేద ప్రజలకు గొప్ప వైద్య సేవలను అందించి పేరు, ప్రఖ్యాతులు సాధించడమే కాక, పద్మభూషణ్, పద్మవిభూషన్ వంటివి పొందారని, అందులో తెలంగాణ నుండి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషన్ పొందారని అన్నారు. రోగులకు గౌరవంగా చికిత్స చేయాలని, ప్రతి డాక్టర్ దేవుడితో సమానమని, డబ్బే ధ్యేయంగా కాకుండా, ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేయాలని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల వైద్య సంక్షేమం కోసం రాజీవ్ చేయూత, 108 అంబులెన్స్ వాహనాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తున్నదని ,నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 40 వేల చదరపు అడుగులో క్రిటికల్ కేర్ యూనిట్ ను నిర్మించడం జరిగిందని, ఈనెల 5న దానిని ప్రారంభించనున్నామని, అలాగే కనగల్ పి హెచ్ సి లో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించామని, ప్రభుత్వ వైద్య కళాశాలను 28 ఎకరాలలో నిర్మించడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ వైద్యుల కృషి వల్ల గత నెల జిల్లా వ్యాప్తంగా సున్నా మాతా మరణాలు ఉన్నాయని, శిశిమరణాల 30!! తగ్గాయని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో లైఫ్ సేవింగ్ కార్యక్రమాలలో భాగంగా ఫోటో తెరఫీ, బేబీ వార్మింగ్ పరికరాల వంటివి ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఎం బి బి ఎస్ మనసుల జీవితాలను కాపాడే అద్భుతమైన కోర్స్ అని అన్నారు. డాక్టర్లు దేవుడితో సమానమని, వైద్య వృత్తి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు అని అన్నారు. నూతనంగా వైద్య విద్య పట్టాలు పొందిన డాక్టర్లు ఎంతోమందికి వైద్య సేవలు అందించాలని, సంఖ్యాపరంగా చూడకుండా ఎంతమంది ప్రాణాలు కాపాడేమో, ఎంత మంచి నాణ్యమైన వైద్య సేవలు అందించామో చూడాలని ప్రివెంటివ్ మెడిసిన్ పై దృష్టి సారించాలని ,అలాగే వైద్య విద్యలో భాగంగా విదేశాలలో పై చదువులు చదివినప్పటికీ తిరిగి భారతదేశానికి నల్గొండ ప్రాంతానికి వచ్చి పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఏ .నరేంద్ర కుమార్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి మాట్లాడారు. ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరిండెంట్ అరుణ కుమారి పాల్గొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్లు వైద్య విద్యను పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థులకు పట్టాలను అందజేశారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

*అనంతగిరి ఏప్రిల్ 03 ప్రభాత వార్త:* మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఖరీఫ్ సీజన్ వరి కోతలు ప్రారంభించి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు.కొనుగోలు కేంద్రాలు మండలంలో లేకపోవడంతో రోడ్లపై ధాన్యం పోసి రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని,ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుండి రైతుల్ని మోసం చేస్తూనే వస్తున్నారని ఆయన మండిపడ్డారు.గత సీజన్లో 500 బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వ ఇంతవరకు బోనస్ అందించకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. వరి సాగుకు పూర్తిస్థాయిలో నీళ్ల అందించుటలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండపెట్టీ రైతులు కన్నిటికీ కారణమైందన్నారు. ఓవైపు నీళ్లందగా రైతులు నష్టాల్లో కూరుకుపోతే ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక దళారుల చేతుల్లో మోసపోతున్నారన్నారు. రైతులకు న్యాయం



చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం చెందిందని ఆయన స్పష్టం చేశారు.తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల్ని ఆదుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉద్యమిస్తామని అనే హెచ్చరించారు.

# వృక్షాలు,వన్యప్రాణులను రక్షించుకుంటేనే మనుషులు జీవించేది

*మునగాల ఏప్రిల్ 3 ప్రభాతవార్త* స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల నందు పర్యావరణ మార్పులు పరిణామాలు అనే అంశంపై పాఠశాల యూత్ అండ్ ఎకోక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోదాడ ఎఫ్ఆర్ఓ ఆదిత్య పాల్గొని మాట్లాడుతూ వాతావరణ మార్పులకు, అధిక ఉష్ణోగ్రతలు పెరగడానికి అడవులు రోజురోజుకు తగ్గిపోవడమే ప్రధాన కారణం అన్నారు. అడవులను వన్యప్రాణులను కాపాడుకున్నప్పుడే మనుషులు సంతోషంగా జీవించగలుగుతారన్నారు. ఈ ప్రయత్నంలో




అధ్యాపకులు విద్యార్థులు భాగస్వాములై ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించాలన్నారు. మోడల్ స్కూల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణాన్ని పరిరక్షి ంచడంలో, మొక్కలు నాటడంలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వారికి అవగాహన కలిగించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమానికి ఆహ్వానించి తమను శాఖా పరంగా భాగస్వాములు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పందిస్తూ తాము పాఠశాలలో ఇకనుండి ప్లాస్టిక్ వినియోగం చేయమని, ప్రతి పుట్టినరోజుకు మొక్కలు నాటుతామని తద్వారా పర్యావరణాన్ని, వన్యప్రాణులను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ఒరుగంటి రవి, ఎస్ రాధాకృష్ణ, సేంద్రీయ వ్యవసాయ ప్రచారకులు ములుగునూరు గోపి, పాఠశాల అధ్యాపకులు ఎన్ రామలింగ చారి, షేక్ షరీఫ్ ఉపాధ్యాయులు

# కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*అనంతగిరి ఏప్రిల్ ప్రభాత వార్త:* ఈనెల 12వ తేదీన అనంతగిరి మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.గురువారం సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు అనంతగిరి మండల సిపిఐ కార్యదర్శి బద్ధం కృష్ణారెడ్డి తో కలిసి వారు మాట్లాడుతూ దేశం మొత్తంలో అత్యంత దయనీయ స్థితి లో జీవించేది ఉపాధి కూలీలు మాత్రమేనని,వారికి జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు



నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదని ఇటీవల కాలంలో కేవలం ..7 రూపాయల కూలి పెంచి ఉపాధి కూలీలను అవమానపరిచారని అన్నారు.పార్లమెంటు సభ్యుల మాజీ పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలను వేలాది రూపాయలుగా పెంచి లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతం రూపంలో ఇతర అలవెన్స్ రూపంలో అందుకుంటున్నారు.ఉపాధి కూలీలకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని,ఉపాధి కూలీలు పని చేసే చోట అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని ఇంటి వద్ద నుంచి పని ప్రదేశానికి ప్రయాణం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారికి అవసరమైన పనిముట్లు నీళ్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులు,ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధలను మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు వారు తెలిపారు.12న అనంతగిరిలో జరిగే మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీలం నాగభద్రం,ఎక్స్ ఎంపీటీసీ కో ఆప్షన్ నెంబర్ షేక్ లాల్ సాబ్,పేరం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

*నడిగూడెం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త:* నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ చెరువు సారంగయ్య చెరువుకు వెళ్ళు ప్రధాన కాలువ పూడికతీకితతో పాటు శాశ్వత పరిష్కారం చేసి వరద నుండి గ్రామాన్ని కాపాడాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొని గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలపై మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు .భారీ వర్షాలకు బస్టాండ్ చెరువు నుండి ప్రధాన కాల్వ ద్వారా వరద నీరు ఎస్సీ కాలనీ బీసీ కాలనీ తో పాటు ఊరు సగం వరదలతో మునిగిపోతుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పూడికతీత తీసి



కల్వర్ట్స్ నిర్మాణం చేపట్టి గ్రామం మీదకు వరదనీరు రాకుండా చూడాలని మంత్రిని ఎమ్మెల్యేని కోరారు .వేంటనే స్పందించి సమస్య ను పరిస్కరం చూపాలని అధికారిలను మంత్రి ఎమ్మెల్యే ఆదేశించారు .ఈ కార్యక్రమంలో దున్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త* స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, హారతులు, పంచామృత అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు,గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,సురేంద్రశర్మ అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.




## యూనివర్సిటీ భూములను కాపాడుకునే వరకు ఉద్యమం

*నడిగూడెం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త:*



నడిగూడెం మండల కేంద్రం లో గురువారం సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బ్నెల్లకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజాస్వామ్యంలో నిర్బంధాలు అక్రమ అరెస్టుల అని ఆయన అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను కాపాడుకునే వరకు సిపిఎం ఉద్యమాలు ఆగవు అని భూములు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని విద్యార్థులు చేసే ఉద్యమానికి పూర్తి అండదండలుగా ఉండి భూములు అమ్మ కుండ కాపాడుతామని రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులు మంచిది కాదని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు. ప్రభుత్వ ము ఉద్యమాలను అణచివేసే చర్యలను చేపడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ఉద్యమించే హక్కు రాజకీయ పక్షాలకు ఉంటుందన్నారు. అరెస్టులతో ఎంతో కాలం ఉద్యమాలను ఆపలేరన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన

*నడిగూడెం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:* గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వము నిరక్ష ్యం చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మండల వెంకన్న అన్నారు. గత ప్రభుత్వంలో నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ సమస్యలు పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే ఈ నెల 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. వేతనాలను పెంచడం లేదని సర్వీసు క్రమబద్ధీకరించకుండా కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని 51 జీవో సవరించాలన్నారు. బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:* పురపాలక కేంద్రంలోని తక్షశిల హైస్కూల్ 19952004 (1 నుండి 9వ తరగతి వరకు) బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారము పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కర్నాటి కళ్యాణ వేదిక లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బాలరాజ్ ,సంగమేశ్వర్ ,దానయ్య లను శాలువా మొమెంటాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్ రెడ్డి ,వెంకటేష్ ,మహేందర్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి ,ఆశ్రిత ,స్వర్ణ ,శ్రీలత మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

## .భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

ధనవంతులతో పాటు పేదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని, సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తా సన్న బియ్యం పంపిణీలో భాగంగా గురువారం వలిగొండ పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో రెండు విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి బీదవాడు కూడా సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. రేషన్ కార్డు లేని వారు నిరంతరం ప్రతి ఒక్కరూ మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువత బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు ఈ పథకం ద్వారా ఐదు లక్షల వరకు ఉపాధి కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్నబియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో పథకాలు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. ఈ



కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డీఎస్ఓ వనిజాత, రేషన్ డీలర్ల సంఘం జిల్లా,మండల అధ్యక్షులు రాజయ్య, పాశం స్వామి, సివిల్ సప్లై డి టీ బాలమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్, ఆర్ ఐ లు కరుణాకర్ రెడ్డి,మనోహర్ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, నాయకులు కార్యకర్తలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేతకను మూటకట్టుకుంటున్న కాంగ్రెస్ సర్కార్

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ఎన్నికలు జరిగిన అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా మూటకట్టుకుందని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిందని, ఆరు గ్యారంటీలకు అర్హులైన పేదల నుంచి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పొర్లగడ్డతండాలో బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఆంబోతు హాతీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంగోతు భగవాన్, ఉదావత్ శంకర్,



గూడూరు మంజునాథ్‌రెడ్డి, కొర్ర రాజేష్, అంగోతు రాజేందర్, ఉదావత్ రామకోటి, ఉదావత్ రవిబాబా, అంగోతు అంజి తదితరులున్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

*రామన్నపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా గురువారం నిర్వహించినారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ అధ్యక్షులు మిర్యాల మల్లేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం ఆనాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాల్గొని విస్నూర్ దొర రామచంద్ర రెడ్డి అరాచకాలను ఎండగడుతూ ఆనాడు కమ్యూనిస్టులు స్థాపించిన గుప్త దళం లో చేరి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైనరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వనం చంద్రశేఖర్, పెద్దకుర్మ మోటే లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి గొరిగె నరసింహ, గొరిగె బీరప్ప, మోటే రమేష్, మోటే మధు,జమ్మి నరేష్, గొరిగె అంజయ్య, మోటే శ్రీను, గొరిగె బక్కులు,మోటే మహేష్, మోటే రాజు, వల్లూరి ఐలయ్య, ఎర్ర లక్ష్మణ్,బండ నరేష్, మోటే సైదులు, జమ్మి రాములు, మోటే గణేష్, బండ మత్స్యగిరి,గొరిగె వీరేష్ నాయకులు బుడ్డ లింగస్వామి, బుడ్డ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




# పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం

*బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*



ప్రతి పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం రహీంఖాన్ గూడెం జంపల్లి గుర్రాల దండి పెద్ద పలుగు తండా అన్నం పట్ల తదితర గ్రామాల్లో గురువారం సన్న బియ్యం పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాని కడుపు నింపాలని ఆలోచనతో పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో సన్నబియ్యం పథకం ద్వారా సన్న బియ్యం పంపిణీచేసినట్లు తెలిపారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఇన్చార్జి తహసిల్దార్ భగత్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఆర్ఐ ప్రియాంక తోపాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, రాజేశ్వర్ గౌడ్, వీరు నాయక్, సతీష్ నాయక్, గోపి నాయక్, తాళ్ల శ్రీనివాస్, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

## భువనగిరి వార్త



# ఉచితంగా రాగి జావా పంపిణీ చేస్తున్న బాంబినో పరిశ్రమ

*బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబినో పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా రాగి జావా రక్షి త మంచినీరు మజ్జిగ పంపిణీని గురువారం సిఐ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాంబినో యాజమాన్యం 1984 నుండి నిరంతరంగా ప్రజలకు ఉచితంగా రాగిజావ, మంచినీళ్ల అందించడం అభినందనీయమని అన్నారు. చిరుధాన్యాలతో కూడిన రాగి జావా అంబలి అందించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. లక్ష్మీ నరసింహ స్వామి అఖండ జ్యోతి, శ్రీరామనవమి తెలుగు పండుగలతో పాటు రంజాన్ క్రిస్మస్ పర్వదినాలకు కూడా బాంబినో యాజమాన్యం సేవా కార్యక్రమాలు చేపట్టడం లో ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఎండి ఎం. సుబ్రహ్మణ్యం, సీనియర్ మేనేజర్ ఎండి. రఫీక్, యూనిట్ ఇంచార్జ్ శాస్త్రి హెచ్ ఆర్ మేనేజర్ చంద్రమోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు బెండ ప్రవీణ్ భాస్కర్ రెడ్డి, సోమ శివకుమార్, లింగారెడ్డి, అస్గర్ అలీ, చంద్రయ్య, రొడ్డ శ్రీను, వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ లేబరేటరీ సేవలు అభినందనీయం

*వలిగొండ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*



చౌటుప్పల్ మండలంలోని దివిస్ లేబరేటరీ కంపెనీ యాజమాన్యం గ్రామాల అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోకారం గ్రామంలో నూతనంగా 16 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్, నూతన భవన ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ దివిస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చించి ప్రజల అవసరాలను తీర్చడం, రైతులకు సాగునీరు కాలువలను మరమ్మత్తులు చేపట్టడం వంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివిస్ అధికారులు సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, మాజీ ఎంపీపీ రమేష్, గుండు దానయ్య పాండు నరేష్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ బస్టాండ్ లో కార్గో సేవలు పునరుద్ధరించండి

*మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



మోత్కూర్ బస్టాండ్ లో ఆర్టీసీ కార్గో సేవలు నిలిపివేయడంతో దూర ప్రాంతం నుండి పార్సిల్ పంపించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే కార్గో సేవలు పునరుద్ధరించాలని మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బయ్యని రాజు ఆర్టీసీ అధికారులను కోరారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బస్టాండ్ లో ఆర్టీసీ కార్గో సెంటర్ మూతపడడంతో సూర్యాపేట, తిరుమలగిరి, హైదరాబాద్, భువనగిరి తొర్రూరు నల్గొండ,, ఇతర దూర ప్రాంతాల నుండి పార్సిల్ పంపించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు శ్రీ చేశారు. టెండర్ సమయం పూర్తి కావడంతో కార్గో సేవలు నిలిపివేశారని వెంటనే టెండర్లను పిలిచి కార్గో సేవలు నిలిచిపోకుండా ఆర్టీసీ అధికారులు, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను డిమాండ్ చేశారు. వెంటనే కార్గో సేవలు పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారులకు ఆయన కోరారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

...అభినందించిన సిఐ,ఎస్ఐ

**చండూరు,3ఏప్రిల్,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాల వరకు ప్రతీనెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి 1న గాంధీజీ ఫౌండేషన్‌ను ప్రారంభించారు.ఈ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా గురువారం ముఖ్య అతిథులుగా సిఐ ఆదిరెడ్డి,ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ హాజరై స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులు సంపాదించగానే అయినవాళ్లను మర్చిపోతున్న ఈ రోజుల్లో పేదలకు ఆసరాగా నిలుస్తూ డా. కోడి శ్రీనివాసులు ఫౌండేషన్‌ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఇంకా ఎక్కువమందికి సేవ చేసే శక్తి



భగవంతుడు ప్రసాదించాలని,రాబోయే రోజుల్లో ఫౌండేషన్ మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.ఆయనను ఆదర్శంగా తీసుకుని పలువురు ముందకువచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ సత్య నారాయణ మూర్తి, పులిపాటి రాధిక,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి, గణేష్,తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మర్రిగూడ,3ఏప్రిల్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అభ్యర్థులకు గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.నేనావత్ రాజ్యకు రూ.60వేలు, సెగోజు ఈశ్వరాచారికి రూ.60వేలు,ఏ.రాములుకు రూ.60వేల విలువల గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,నక్క శ్రీనివాస్ ,మాజీ జెడ్పీటిసి మేతరి యాదయ్య, జమ్ముల వెంకటేష్,ఊరిపక్క జంగయ్య,మాజీ సర్పంచ్ దండేటికార్ అంజ య్య,కొట్టం రమేష్, ఎలిమినేటి సతీష్‌రెడ్డి,కొట్టం శ్రీనివాస్,రామిడి వెంకట్‌రెడ్డి,ఉప్పునుతుల మల్లయ్య,చిన్న మల్లయ్య, బొచ్చుసత్తయ్య,మెగవత్ గోపాల్,సిలువేరు యాదయ్య,గ్యార వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ

....మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి,3ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కార్ కృషి చేసిందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ వన మైసమ్మ ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన సందర్భంగా ఆయన ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ దైవ చింతనతలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని,సనాతన హిందూ ధర్మరక్షణ, పరిరక్షణ కోసం కెసిఆర్ విశేష కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికోసం,పునర్నిర్మాణంకోసం కెసిఆర్ విశేష కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ సిద్దగోని కృష్ణగౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్,ఐతగోని శేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులుఉడుత అక్రంయాదవ్, ఈరటి శేఖర్,ముద్దం జోగయ్య,కేతావత్ జగన్ నాయక్, బాదేపల్లి నీరంజన్,చందర్‌నాయక్,జైపాల్,సిమర్ల శ్రీనుయాదవ్, మదార్, జంగయ్య, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన ట్రునాల్ మిషన్ ప్రారంభం

**మర్రిగూడ,3ఏప్రిల్,ప్రభాతవార్త:** మర్రిగూడ సిహెచ్‌సిలో అధునాతన ట్రునాల్ మిషన్‌ను జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి గురువారం ప్రారం భించారు.ఈ మిషన్ ద్వారా టిబి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ,నాంపల్లి,విటినగర్ పిహెచ్‌సిల పరిధిలోని టిబి లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ మిషన్‌ద్వారా తెమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.ఈ టెస్‌లో టిబి జబ్బు ఉన్నదా, లేదా, ఉంటే ఏ స్టేజిలో ఉన్నదనే విషయాలు ఈ ట్రునాల్ మిషన్ నిర్ధారణ చేస్తుందని తెలిపారు.టిబి వ్యాధి లక్షణాలు ఉన్నవారు టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, వ్యాధి నివారణకు సహకరించాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శంకర్‌నాయక్, డాక్టర్లు. శాలిని, దీపక్,అరుణతార,టబి నోడల్ అధికారి ప్రేమ్‌కుమార్, సైదులు, వసంతం,బాల నాగరాజు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు

**మునుగోడు,3ఏప్రిల్,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇన్చార్జ్ మందుల సత్యం కురుమ,కెవైసిఎస్ మునుగోడు మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,వరంగల్‌లో ఏర్పాటు చేసిన విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కెవైసిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వాలే నాగరాజుకురుమ,మండల సహాయ కార్యదర్శి బండారు మహేష్ కురుమ, డోలుదెబ్బ నాయకులు మల్గా యాదయ్య కురుమ, గుత్తి రాజు కురుమ,మెట్టు శంకర్,సురేష్,గురుపాదం,దొడ్డి కొమురయ్య అభిమానులు,తదితర కులబాంధవులు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరానికి విశేష స్పందన

**చింతపల్లి,3ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆయుష్‌శాఖవారి ఆధ్వర్యంలో చింతపల్లి సాయిబాబా గుడి ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిభిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు ఇందిర ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్‌విభాగం రిజినల్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ రవినాయక్,సాయిసన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంచజ హాజరై మాట్లాడుతూ ఈ శిభిరంలో మోకాళ్ల,నడుము, జీర్ణకోశ, శ్వాసకోశ వ్యాధులకు,స్త్రీలకు సంబం దించిన వ్యాధులకు,మూత్రపిండాల్లో రాళ్ల,అర్షమొలలు, చర్మసంబంద, నరాల బలహీత వ్యాధులకు సంబందించి 150మందికి పైగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ వైద్యశిభిరం చింతపల్లి బాబా గుడి ప్రాంగణంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతినెల మొదటి గురువారం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



## త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

....గట్టుపల్లి నర్సిరెడ్డి

**నాంపల్లి,3ఏప్రిల్,ప్రభాతవార్త:** త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభ వుతాయని సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి మంల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయంలో ఆయన అధ్యక్షతన వరిధాన్యం, కొనుగోలు సెంటర్లపై సంబందిత అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ ఈ సీజన్‌లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని మండల రైతులకు సూచించారు.త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని,రైతు సోదరులు ధాన్యం సాలు లేకుండా,మట్టిపెల్లలు లేకుండా పొలాల వద్దనే ఆరబెట్టుకుని రావాలని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.అదేవిదంగా రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,త్రాగు నీరు,తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమలో సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శివకుమార్,వైస్ చైర్మన్ సత్తయ్య,సంఘం సిఈవో నితీష్,పాలకవర్గ సభ్యులు ఆదిరెడ్డి, సతీష్,కావూరియా, వెంకట్‌రెడ్డి, రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపుల్లో మోడి ఫోటోలు అమర్చాలి

...తహసీల్దార్‌కు వినతి



**మర్రిగూడ,3ఏప్రిల్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోతుందని బిజెపి నాయకులు ఆరోపించారు.ఇందుకు నిరసనగా తెలుపుతూ మర్రిగూడ తహసీల్దార్‌కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపుల్లో లబ్దిదారునికి అందజేస్తున్న ఆరు కిలోల సన్నబియ్యంలో 5 కిలోలు కేంద్రానివేనని ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందజేయబడుతుందని తెలిపారు.కాబట్టి అధికారులు,డీలర్లు విధిగా ప్రధానమంత్రి మోడీ ఫోటోలు షాపులో లబ్దిదారులకు కనిపించేవిదంగా అమర్చాలని కోరారు.ఈ విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా బిజెపి తరుపున భారీగా ఆంధోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమరేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి,రాజుగౌడ్, శ్రీనవాస్‌రావు, యాదగిరి, లింగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఆపండి

*గట్టుప్పల్,3ఏప్రిల్,ప్రభాతవార్త:*

హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడేందుకు పోరాడుతున్న యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టును ఆపాలని,అరెస్టు అప్రజాస్వామి కమని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖమ్మం రాకేష్ అన్నారు. చలో హెచ్‌సియు కార్యక్రమానికి తరలి వెళ్లకుండా తెల్లవారు జామున పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ అక్రమ అరెస్టులను ఆపకపోతే ఏబివిపి ఆధ్వర్యంలో ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రతికా ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యం

**ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి**

**చిట్యాల రూరల్, ఏప్రిల్ ౦౩, ప్రభాతవార్త :** సంపన్నులు తినే బియ్యాన్ని పేదలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని అంద జేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్ గ్రామాల్లోని చౌకధరల దుకాణాల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని సభ్యులకి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన లబ్ధిదారులు ఎవరు తినేవారు కాదని అది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సన్న బియ్యం పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పుకు నాంది అని కొనియాడారు. లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. సన్నబియ్యం పంపిణీతో లబ్ధిదారుల్లో సంతోషం నెలకొందని తెలిపారు. ప్రజలకిచ్చిన ప్రతీ హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వ్యవసాయ



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, మారుపాకల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పాలెం కృష్ణయ్య, యాకారి లింగస్వామి, నాయకులు తాటి రవీందర్, సురిగి లింగస్వామి, బండ అంజయ్య, పంతంగి రంగారావు, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, దోర్నాల రామచంద్రం, వర కాంతం అంజిరెడ్డి, బండ శేఖర్, గోపగోని లింగస్వామి, బుస్సు శ్రీనివాస్, అన్నె బోయిన రమేష్, నక్కెర్తి శ్రీనివాస్, రెడపాక స్వామి, కంచర్ల నారా యణ, ఆవుల సైదులు యాదవ్, నాగాచారి, అయిలయ్య, రేషన్ డీలర్లు అత్తెల్లి నర్సమ్మ, గోపగోని శ్రీనివాస్, శ్రీకాంత్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## సమగ్ర సర్వే బహుళ ప్రయోజనాలు

**డా . బెల్లి యాదయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు**



**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 3** నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ వాలంటీర్లు ఎన్.ఎస్ .ఎస్ వారు .వారం రోజుల ప్రత్యేక శిబిరం నాలుగో రోజు విద్యార్థులు అధ్యాపకుల మార్గదర్శ కత్వంలో చేపట్టిన గ్రామ సమగ్ర సన్నాహక సభకు అధ్యక్షత వహించి మాట్లా డిన ప్రధాన ఆచార్యులు డా. బెల్లి యాదయ్య గ్రామ సమగ్ర సర్వే ద్వారా విద్యార్థులు ప్రజలకు సంబంధించి అనేక విషయా లను లోతుగా తెలుసుకోగలుగుతారని, ఆరోగ్యం ఆర్థికం విద్య వ్యవ సాయం, ఉపాధి వనరులతోపాటు ప్రజల జీవనప్రమాణాలపై విద్యార్థు లకు మంచి అవగాహన ఏర్పడుతుందని, బహుళ ప్రయోజన దాయకమైన గ్రామ సర్వేలో వాలంటీర్లంతా ఆసక్తితో పాల్గొనాలని అన్నారు మార్గదర్శకత్వంలో చేపట్టిగ్రామ సమగ్ర సర్వే సన్నాహక సభకు గ్రామాభివృద్ధికోసం మంచి ప్రణాళికను సర్వేతో రూపొందించ వచ్చునని, కలెక్టివిటి కొలాబరేషన్ కమ్యూనికేషన్ కాన్ఫిడెన్స్ వంటి వ్యక్తిత్వ వికాస లక్షణాలు శీగ్రగతిన వాలంటీర్లలో పెంపొందు తాయని ఈ ఉదయం సమగ్ర సర్వే కు వెళ్లిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లలతో గ్రామాధ్యయనంపై ప్రేరణ కల్పిస్తూ ప్రధానాచార్యులు మాట్లాడారు. కార్య క్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె. హరిత అనుసంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో సర్వే బృందాలకు సలహాదారులుగా వ్యవహరించిన వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, శ్రీను, సతీష్, శివశంకర్, నర్సింహాచారి, ఉపేందర్, గ్రామపెద్దలు పాల్గొన్నరు.

# వైభవోపేతంగా ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన





**చిట్యాల రూరల్, ఏప్రిల్ ౦౩, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన గురువారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండువగా జరిగింది. వేద మంత్రోచ్ఛ రణల నడుమ పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు ఆలయ కమిటీ దిగ్వి జయంగా నిర్వహించింది. దీనికి ముందు ఉదయం నుంచే గణపతి పూజ, ప్రత్యేక హోమం, పూర్ణాహుతి, పూజలను ఆలయ అర్చకులు రాగిచేడు జయంత్ కుమార్ శర్మతో పాటు తాళ్ళపాక అశోక్ శర్మ, మామిళ్లపల్లి అనిల్ కుమార్ శర్మ, తరిమెల అనిల్ కుమార్ శర్మ వేద పండితులు శాస్త్రోక్తంగా యంత్ర, కలశం ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. అనంతరం శిలతో తయారుచేసిన ధ్వజ స్తంభంను ప్రొక్లేనుతో ప్రతిష్టింపజేశారు. ఉదయమే ధ్వజస్తంభ ప్రతిష్ఠను తిలకించేందుకు గ్రామస్థులంతా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. గ్రామస్తులు, ఆడపడుచులు స్వామివారిని దర్శించు కొని, హోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి ఆశీర్వచ నాలు అందజేసి, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ధ్వజస్తంభం దాత ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, గ్రామ పీఏసీఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించు కొని, ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కమిటీకి రూ. 1.45 లక్షలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచ నాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 3** గురువారం నాడు నకిరేకల్ మండలంలోని నోముల ఓగోడు చందుపట్ల తాటికల్లు గోరింకల పల్లి టేకులగూడెం గ్రామా లలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చందుపట్ల టేకులగూడెం తాటికల్లు నోముల నకిరేకల్ ప్రారంభించారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రైతులు మద్దతు ధరకు అమ్ము కోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నేడు నకిరేకల్ మండలంలో ని పిఏసిఎస్ సెంటర్లను సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాం ధాన్యం వేగంగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది. రైతులు దళారుల చేతులు మోసపోకండి ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ ఎమ్మార్వో ఎంపీడీవో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారులు నాయకులుపాల్గొన్నారు

## అన్నెపర్తిలో ముగిసిన ఎన్ ఎస్ ఎస్ వేసవి శిబిరం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 3** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ఆధ్వర్యంలో అన్నెపర్తి గ్రామంలో గత వారం రోజుల నుండి నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వేసవి శిబిరం ముగింపు సమావేశానికి కోఆర్డినేటర్ మద్దిలేటి కళాశాల ప్రిన్సిపాల్ డా॥కె. ప్రేమ్‌సాగర్ పాల్గొని విద్యార్థులను మరియు గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ సమస్యలను ఆకలింపు చేసుకొని సమస్యల పరిష్కారాల దిశగా క్రియాశీలక పాత్ర పోషించేందుకు ఉత్తమ పౌరులుగా రూపొందేందుకు శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల శ్రమదానం వల్ల గ్రామంలోని కూడళ్ళు మరియు దేవాలయాలు శుభ్రపరచడమే కాక స్థానిక విద్యార్థులు మరియు యువకులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బొడ్డు వీరస్వామి, డా॥కె. సత్తిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కళింగాచారి, గ్రామ పెద్దలు బాణాలసత్తిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**చైర్మన్ చౌగోని .రజిత .శ్రీనివాస్ గౌడ్**



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో . తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల సన్న బియ్యం పంపిణీ మూసి రోడ్డు గీతా మందిరం దగ్గర మరియు బొడ్రాయి బజార్ కాడ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి. కృష్ణమూర్తి కౌన్సిలర్లు రాచకొండ సునీల్. చౌగొని రావులమ్మ .సైదులు యాసారపు .లక్ష్మీ .వెంకన్న గర్షకోటి. సైదులు .చౌ గొని అఖిల ..లక్ష్మణ్ .పోతుల సునీత .రవీందర్ .మట్టపల్లి. కవితా. వీరేందర్ .గాజుల. సుకన్య .శ్రీనివాస్ .కాంగ్రెస్ సీనియర్. నాయకులు .లింగాల. వెంకన్న కొండ .వెంకన్న .కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### డిండిలో సన్న బియ్యం పంపిణీలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**డిండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యాన్ని ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని గుండ్లపల్లి మండల కేంద్రం డిండి లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమని ఆయన అన్నారు .ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు బియ్యం పథకంలో అనేక లోపాలు ఉన్నాయని, ముఖ్యంగా ఈ బియ్యం 90 శాతం రీసైక్లింగ్ అవుతున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేనివిధంగా సన్న బియాన్ని రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగు తున్నదని, అందువలన రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని ఆయన కోరారు. ఏదుల రిజర్వాయర్ నుండి చేపట్టిన దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతమంతా సస్యశ్యామల మవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న



ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని రైతులు పండించిన సన్న వడ్లను ప్రాసెసింగ్ చేసి సన్నబియ్యాన్ని చౌక ధర దుకాణాలు, రేషన్ షాపులు, హాస్టళ్లు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చరిత్రలో ఎప్పుడు ఈ విధంగా ఇవ్వలేదని, రైతులు సన్న ధాన్యాన్ని పండిస్తే తిరిగి పేదవారికి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం కింద పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఈ బీసీలకు 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నదని, నిరుద్యోగ యువతీ యువకులందరూ స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ,ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నధాన్యం కొనుగోలు చేయడం జరుగు తుందని, అందువల్ల రైతులు సన్న ధాన్యాన్ని పండించాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్స హిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, దేవరకొండ ఏఎస్పీ మౌనిక, తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, జిల్లా పౌర సరఫరాల అధికారి హరీష్, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దేల శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి రావు, మేకల కాశన్న, బొల్లె శైలేష్, వావిళ్ల సాలయ్య, మందుల పోషాల్ పొలం లక్ష్మణ్ పోల వెంకటేష్, రేషన్ డీలర్లు మంజుల శ్రీనివాస్ మూడవత్ రవి ఆనంద్ కృష్ణయ్య బుషిపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ...ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,3ఏప్రిల్,ప్రభాతవార్త:** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ వన మైసమ్మ ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా ఆయన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కుంటూ ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవాటు చేసుకోవాలన్నారు. ఇక్కడి అమ్మవారిని దర్శించుకుని ఏ కోరిక కోరినా తప్పకుండా నెరవేరుతుందని పేర్కొన్నారు.గత ఎన్నికల సందర్భంగా తాను అమ్మవారిని దర్శించుకుని పోలేపల్లి రాంనగర్ నుండి ప్రచారం ప్రారంభించామని తెలిపారు.అమ్మవారి దీవెనలు పొంది ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. దేవాల అభివృద్ధి కొరకు తాను ఎల్లవేళలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల వెంకటయ్యగౌడ్,మాజీ ఎంపిపి కొండూరి భవాని పవన్‌కుమార్,మాల్



మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ జెడ్పీటిసి హరినాయక్,అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్,గడ్డం పురుషోత్తంరెడ్డి,మాజీ జెడ్పీటిసి జంగిటి నరసింహ యాదవ్, దొంతం వెంకట నరసింహారెడ్డి,ముచ్చర్ల యాదగిరి,యాచారం యాదగిరిగౌడ్, ఆర్ఎన్ ప్రసాద్,గుండ్లపల్లి నర్సిరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సిద్దగొని కృష్ణగౌడ్,మునుకుంట్ల శేఖర్‌గౌడ్,కొప్పుల జంగయ్యగౌడ్, దొంతగోని శేఖర్‌గౌడ్,పలు గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,గ్రామ ప్రజలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో రద్దయిన బార్ స్ధానంలో దరఖాస్తుల కొరకు నోటిఫికేషన్

*నల్గొండ .ప్రభాతవార్త .ఏప్రిల్ 3*

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రద్దయిన ఒక బార్ కు దరఖాస్తు చేయుటకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది. ఆసక్తి గలవారు తేదీ 26.04.2025 సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేయవలెను.ఇట్టి బార్ కొరకు దరఖాస్తు చేయుటకు అప్లికేషన్ ఫారం తో పాటు రూ. 1,00,000/ విలువగల చాలాన్/ డి. డి., (3) కలర్ పాస్ ఫోటోలు, దరఖాస్తుదారు సంతకం చేసిన ఆధార్ కార్డు కాపీ లేదా పాన్ కార్డు కాపీ జత చేయవలెను. ఒక దరఖాస్తుదారుడు తగిన చాలాన్/ డి. డి. లను జతపరుస్తూ ఎన్ని దరఖాస్తులు ఐనా ఇవ్వవచ్చు. ఇట్టి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో వారి యొక్క సంవత్సరిక ఎక్సైజ్ ట్యాక్స్ రూ.42 లక్షలు. 21 సంవత్సరాలు వయసు పైబడిన వారు ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. కానీ, ఎక్సైజ్ చట్టం1968 క్రింద శిక్షి ంపబడిన వారు, ఎక్సైజ్ రెవెన్యూ ఎగవేసిన వారు, న్యాయస్థానాల ద్వారా దివాలా తీయబడినవారుగా ప్రకటించబడ్డవారు మాత్రం దరఖాస్తు చేయుటకు అనర్హులు. చాలాన్ తీయుటకు హెడ్ ఆఫ్ అకౌంట్ వివరాలు:

డి డి ఓ కోడ్ 29012304001 మేజర్ హెడ్0039 మైనర్ హెడ్ 800 సబ్ హెడ్02డీటెయిల్డ్ హెడ్ 800డిడి తీయదలచినవారు: డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ ఆఫీసర్, నల్గొండ వారి పేరు మీద నల్గొండలో చెల్లింపు అయ్యే విధంగా తీయవలెను.ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను తాము స్వయంగా కానీ, ఆథరైజ్డ్ వ్యక్తి ద్వారా కానీ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ కార్యాలయం, రామగిరి, నల్గొండ యందు లేదా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ ఉప కమిషనర్ వారి కార్యాలయం, నల్గొండ మరియు . ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం, అబ్కారీ భవన్, నాంపల్లి, హైదరాబాద్ నందు కానీ ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు (తేది: 26.04.2025 వరకు) దరఖాస్తులను సమర్పించవచ్చు.ఇట్టి స్వీకరించబడిన బార్ దరఖాస్తుల నుండి తేదీ 29.04.2025 న ఉదయం 11 గంటలకు కలెక్టర్ చే లాటరీ పద్ధతి ద్వారా బార్ కేటాయించబడుతుంది

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నాం

**నల్గొండ .ప్రభాతవార్త .ఏప్రిల్ 3**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ భూముల పై సుప్రీంకోర్టు హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలో జరగుతున్న విధ్వంసాన్ని, చెట్లను నరకడాన్ని ఆపాలని చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని చాల సీరియస్ గా హెచ్చరించి స్టే విధించింది. దీనిని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటీ హర్షిస్తుంది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ 400 ఎకరాలను కార్పోరేట్ శక్తులకు అమ్ముకునే ప్రయత్నం చేయకూడదు. ప్రధానంగా ఈ సుప్రీంకోర్టు స్టే తోనైనా ప్రభుత్వం యూనివర్శిటీ కి 400 ఏకరాల భూమిని కేటాయించాలని కోరుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ, నియంతృత్వ చర్యలను ఆపాలి. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ కి కేటాయించాలనీ కోరుతున్నాము. విద్యార్థుల పోరాటాల ద్వారా వల్లనే ఈ స్టే విధించారని పోరాడిన విద్యార్థి లోకానికి ప్రజా సంఘాల కు ప్రజాతంత్ర ఉద్యమానికి జేజేలు తెలుపుతున్నాము

## నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలి

### డిపిఓ కొండా వెంకయ్య



**కట్టంగూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉందని ఈ సమస్యను నిరక్ష ్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పామన్ గుండ్ల గ్రామాన్ని సందర్శించి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యలను పరిశీలించడంతోపాటు గ్రామంలో పారిశుధ్య చర్యలను పరిశీలించారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడిని నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, సమస్య అధికంగా ఉంటే ప్రైవేటు బోర్లను అద్దెకి తీసుకొని ప్రజల ఇబ్బందులకు కాకుండా చూడాలని కోరారు. అదేవిధంగా పంచాయతీ పనులను 100!! వసూలు చేయాలని ఆదేశించారు. డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎంపిఓ చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శి జయసుధ తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

### దేవతామూర్తులను దర్శించి పులకించిన భక్తులు

### వేలాదిగా హాజరైన భక్తజనం

నేరేడుచర్ల ఏప్రియల్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలోనూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం





ప్రతిష్టాపన మహోత్స వాలు గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అనంతరం దివ్య మంగళ రూపం లో దర్శనమిచ్చిన సీతారామచంద్ర స్వామి దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేపూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్ల కిషోర్ శర్మ ల ఆధ్వర్యంలో ఉదయం 7.30కు గణపతి పూజ , పుణ్యాహవాచనం , గోపూజ, రక్షా హోమములు తర్వాది న్యాసము, బీజన్యాసము, పీఠ పూజలు,అనంతరం నిర్ణయించిన సుముహూర్తానికే 9.32నిమిషాలకు యంత్రస్థాపన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తదనంతరం భారీ క్రేన్ల సహాయంతో ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. హాజరైన భక్తులందరూ రాగి, ముత్యం ,పగడం, నవధాన్యాలు తదితర పూజా ద్రవ్యాలు ద్వజస్తంభం నెలకొల్పిన స్థలంలో వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అష్టబలి, కుంభ బలి అనంతరం స్వామివారల ఉత్సవ విగ్రహాల కు శాంతి కల్యాణం జరిపించారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు బంధుమిత్రులు, పెద్ద ఎత్తున హాజరు కాగా దాతల సహకారంతో సుమారు 8 వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు, సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు భక్తులకు తాగునీటి సరఫరా చేశారు,ఎం ఎల్ సి శంకర్ నాయక్, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ



అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు లు ప్రత్యేక పూజలు చేశారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పానుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కట్ట కృష్ణారావు, అరిబండి చిన్న సీతయ్య, కట్ట సత్యనారాయణ, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, అరి బండి కిరణ్, దొంగరి వెంకటేశ్వర్లు, కట్ట ప్రసాద్, కట్ట మధు, నల్లమల రాకేష్, మామిడి నరసయ్య, కటికొల శ్రీనివాస్, వీయరమాదగిరి, మామిడి వెంకటేశ్వర్లు, కట్ట పరమయ, కట్ట రాజీవ్, ఎర్ర మాద సాగర్, కరణం సత్యం పాల్గొన్నారు

# అకాల వర్షం అపార నష్టం

### -చెట్లు కూలడంతో రెండు ఇండ్లు ధ్వంసం
### -అకాల వర్షానికి రాలిన మామిడికాయలు
### -గాలి దుమారం వర్షానికి కూలిన కరెంటు స్తంభాలు
### -వర్షంతో పాటు రాళ్లు పడడంతో ధ్వంసమైన వరి చేన్లు





తుర్కపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గురువారం అకాల వర్షానికి అపార నష్టం సంభవించింది. మండల కేంద్రంలో పత్తిపాటి హనుమంతరావు, కళాశాకం అమరేందర్ లకు చెందిన రెండు ఇండ్లు, ఏపాల



కృష్ణ కారు పై చెట్లు కూలడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మామిడి చెట్లు పూర్తిగా మామిడికాయలు రాలిపోయాయి. మండలంలో అన్ని గ్రామాల్లో కురిసిన రాళ్ల వర్షానికి ఊహించని పంట నష్టం జరిగింది. ఆరుకాలం కష్టం చేసి పండించిన పంట పూర్తిగా నష్టం వాటిల్లడంతో రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో చెట్లు కూలడంతో కరెంటు స్తంభాలు విరిగిపోయి కరెంటు పూర్తిగా అంతరాయం ఏర్పడింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలి

చండూరు,3ఏప్రిల్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఆసరా పెన్షన్లు రూ.4వేలు,మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతి నెల 2500రూపాయలు ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలలు గడుస్తున్నా ఓ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు.గురువారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 1,7వ



వార్డులలో అర్హత కలిగిన పెన్షన్‌దారులు, మహిళలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ,రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, చెనగాని శేఖర్,తోకల రవీందర్,గన్నవరం నాగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెట్ల నాగరాజు,తేజ, తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం పథకం కోరకు ధరఖాస్తులు చేసుకోవాలి

మోటకొండూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు ఈ నెల 14 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని గురువారం ఎం పి డి ఓ ఇందిర తెలిపారు. ఎస్ సి,ఎస్ టి,బి సి,ఈ బి సి,ఈ డబ్ల్యు ఎస్ కులాలకు సంబంధించిన యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం,రేషన్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని,వార్షిక ఆదాయం,1,50,000రూపాయలు కలిగి ఉండాలని తెలిపారు. ధరఖాస్తుదారులు స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్ నే ఎంపిక చేసుకోవాలని,మంజూరి అయిన యూనిట్ కాస్ట్ లో 80!! యూనిట్ సామాగ్రి ఇచ్చే సప్లయర్ కు బ్యాంకు చెక్ ఇస్తారని,మిగిలిన 20!! అమౌంట్ యూనిట్ పెట్టిన తరువాత సామాగ్రి సప్లయ్ దారుడికి చెక్ ఇస్తారని తెలిపారు. కుటుంబం లో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధిపథకం మంజూరి చేస్తారని తెలిపారు.

### దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం.


..ఆలేరు ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆలేరు కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. దొడ్డి కొమరయ్య 98 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, గురువారం ఆలేరు పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూమికోసం భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తి ని, ప్రపంచానికి నిప్పు దొడ్డి కొమురయ్య అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆలేరు పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్,మండల అధ్యక్షులు బంద పర్వతాలు, పిక్క శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పత్తి వెంకటేష్, మల్లెల శ్రీకాంత్, గవ్వల నర్సింహులు,జెల్లి నర్సింహులు,మంగ నర్సింహులు, దయ్యాల సంపత్,కుళ్ళ సిద్దులు, కొన్నే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

చండూరు,3ఏప్రిల్,ప్రభాతవార్త:



సన్నబియ్యం పంపిణీ చండూరు పట్టణంలోగల కోట మైసమ్మగుడి దగ్గర గల రేషన్ షాపు 6 వద్ద మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిచే కార్యక్రమం నిర్వహించబడుతుందని చండూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోరిమి ఓంకారంలు గురువారం తెలిపారు. కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు,ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు.

### సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చండూరు,3ఏప్రిల్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలోని 4వ వార్డు జంగాల కాలనీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎస్డిఎఫ్ నిధులనుండి సిసి రోడ్డు మంజూరు చేశారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,జిల్లా ట్రస్మా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,నల్లగంటి మల్లేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి, ఇరిగి వెంకటేశం,బెల్లంకొండ శేఖర్,వెంకటేష్,కిరణ్‌కుమార్,ఇరిగి ప్రశాంత్,ఇరిగి శంకర్,పర్వతం బాలకృష్ణ,పర్వతం నర్సింహ్మ,పర్వతం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-ప్రభుత్వమందిస్తున్న బోనస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



ప్రస్తుత యాసంగి సీజన్‌లో సన్న ధాన్యం కొనుగోలు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఫాక్స్ అధ్వర్యంలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుందని, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తూ చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో గురువారం మిర్యాలగూడ. అలగడ, తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ హరిబాబు, పిఏసిఎస్ చైర్మన్లు బంటు శ్రీనివాస్, పాదూరి సంజీవరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్‌ను పొందాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డి, సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మదుబాబుగౌడ్, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్, మాజీ ఎంపిపి జిందా, సిఇఓలు మచ్చా లచ్చయ్య, ఎం.యాదగిరి, ఎ.నర్సయ్య,ఎఇఓ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి మద్దతు ధర కల్పించకుంటేబిసి సంఘం అధ్వర్యంలో అందోళన

## -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ,ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



గతంలో ధాన్యానికి 2700 ధర ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం రూ.2200 మాత్రమే ధాన్యానికి ధర చెల్లిస్తూరైతులను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిసి యువజన సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్‌తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం స్థానిక బిసి భవన్‌లో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో అధికంగా రైస్‌మిల్లులు ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులుపట్టించుకోకపోవడంతో రైస్‌మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం ధరలు తగ్గిస్తున్నారన్నారు. మార్కెట్‌లో బియ్యం ధర అరువేలు ఉన్నప్పటికీధాన్యానికి రూ.2200లకు కొనుగోలు చేయడంతో రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనాసంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ధాన్యానికి మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే బిసి సంఘం అధ్వర్యంలో అందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరాజు సిద్ధంరాజు, నాయిని భాస్కర్, గంగాధర్, అంజిగౌడ్,ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



సిఎం రిలీఫ్‌ఫండ్ బాధిత కుటుంబానికి భరోనిస్తుందని బిఆర్ఎస్ నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు.గురువారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీకి చెందిన రాపోలు శ్రీనివాస్‌కు రూ.51వేలు, మేకల భవానికిరూ.13,500ల చెక్కులను శ్రీనివాస్ అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావుల సహకారంతో చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్యాక్స్ చైర్మన్ జన్మదిన వేడుకలు

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 03ప్రభాత వార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్ )చైర్మన్, సీనియర్ టీ డీ పి నాయకులు,వేములపల్లి మాజీ సర్పంచ్, టీ డీ పి ఆడహాక్ కమిటీ సభ్యుడు జడ రాములు యాదవ్ జన్మదిన వేడుకలను వేములపల్లి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ రాములు యాదవ్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నట్లు, తెలిపారు.

# న్యాయపరమైన చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

## న్యాయ సేవా కార్యదర్శి మాధవి లత

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*




జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవిలత గురువారం బీబీనగర్ ఐ. సి. డి.ఎస్. అంగన్వాడి టీచర్లు, సూపర్ వైజర్లకు న్యాయ విజ్ఞాన సదస్సును యం. పి. డి. ఒ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించి, సదస్సులో పాల్గొన్న అంగన్వాడి టీచర్లకు బాలల హక్కులు,గర్భస్థ శిశు లింగ నిర్ధారణను నిషేధించే చట్టం, బాల్య వివాహల నిషేధ చట్టం, గృహహింస బాధితులకు ఇచ్చే పరిహార చట్టాలు, పథకం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. బాలిక సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ మైనర్ బాలికల పరిరక్షణ, సంస్థ అందిస్తున్న సేవలు వాటిపై వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ప్రకాశ్ రెడ్డి వివిధ చట్టాలలో, రాజ్యాంగములో మహిళలకు కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. అదనపు సి డి పి ఒ రమ సంస్థ అందిస్తున్న సేవలపై వివరించారు. కార్యాక్రమములో సి డబ్ల్యూ. సి సభ్యులు రుద్రమదేవి, బీబీనగర్ అంగన్వాడి సూపర్ వైజర్ లలిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# దొడ్డి కొమరయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని యాదవ ఉద్యోగులసంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులుకట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు అన్నారు. గురువారం దొడ్డి కొరమయ్య జయంతి సందర్భంగా స్థానిక యాదవ సంఘం భవనం మిర్యాలగూడలోని యాదవ, యాదవ ఉద్యోగుల సంఘాల అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనాటి దొర, దేశముఖులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. నేడు సామాజికంగా దోపిడికి గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసంనిరంతరం ప్రయత్నం చేయాలని, అలా చేసినప్పుడు దొడ్డి కొమరయ్య అశయాలు సాధించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్‌యాదవ్, డొంకల వెంకశ్వర్లు,జానపాటి శ్రీనివాస్, యాదవ యువజన సంఘం నాయకులు గంగుల బిక్షంయాదవ్, బచ్చునబోయిన మహేష్‌యాదవ్,సిరబోయిన శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హర్షవర్ధన్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



*మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన పునాటి తిరుపతిరావు-రాజ్యలక్ష్మిల కుమారుడు హర్షవర్ధన్ ఇటీవల ప్రకటించిన టీజిపిఎస్సీ గ్రూఫ్-1 ఫలితాల్లో 6వ ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా గురువారం పునాటి తిరుపతిరావు నివాసానికిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వెళ్లి తెలంగాణ గ్రూప్-1 జనరల్ ర్యాంక్ సాధించిన హర్షవర్ధన్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ హర్షవర్ధన్ 6వ ర్యాంక్ సాధించడం మిర్యాలగూడ పట్టణానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ బాలాజీనాయక్, పద్మశెట్టికోటేశ్వర్‌రావు, 1వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి పునాటి లక్ష్మినారాయణ, కొత్త మర్రెడ్డి, ఫకీరానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

- మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మకం
- కొనలేక పోతున్న దిగువ మధ్య తరగతి ప్రజలు
- ధరల నియంత్రణ పట్టని అధికారులు





హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో నిత్యావసర వస్తువులైన కూరగాయల ధరలు ఆకాశాన్నంటుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొనలేక అల్లాడుతున్నారు. దోసకాయ దగ్గర నుంచి చిక్కుడు కాయ వరకు ప్రతి కూరగాయల ధరలు 60 నుంచి 80 రూపాయలకు అమ్ముతున్నట్లు వారు వాపోతున్నారు. పట్టణంలో ఇటీవల కాలంలో కూరగాయల వ్యాపారం లాభసాటిగా మారడంతో కొత్త కూరగాయల దుకాణాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా కూరగాయలు అమ్మే వ్యాపారులు సిండికేట్‌గా మారి వాటిని ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. సమీపంలోని మిర్యాలగూడ, కోదాడ, జగ్గయ్యపేట వంటి ప్రాంతాల్లో అమ్మే కూరగాయల ధరలకు ఇక్కడ అమ్ముతున్న కూరగాయల ధరలకు రూ.30 నుంచి రూ.40లు వ్యత్యాసం ఉంటుందని నిత్యం కూరగాయలు కొనే మహిళలు, వినియోగదారులు వాపోతున్నారు. తమ కుటుంబ సభ్యులు కోదాడ, మిర్యాలగూడ ప్రాంతాలకు వెళ్లినపుడు అక్కడ నుంచి రూ.100లకు 4 రకాల కూరగాయలు వస్తున్నాయని, ఇక్కడ రూ.100లకు 2 రకాల కూరగాయలు కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ, మిర్యాలగూడ, జగ్గయ్యపేట వంటి ప్రాంతాల్లో ఒక సొరకాయ రూ.5 లు ఉండగా ఇక్కడ మార్కెట్‌లో రూ.15లు, ఒక పచ్చడి మామిడికాయ అక్కడ రూ.5లు ఉండగా, ఇక్కడ రూ.20లు, దొండకాయ, బెండకాయ, దోసకాయ, వంకాయ వంటివి కేజీ రూ.15లు ఉండగా హుజూర్‌నగర్‌లో రూ.30 నుంచి రూ.50 వరకు అమ్ముతున్నారని, అలాగే పచ్చిమిర్చి కేజీ రూ.15 ఉండగా ఇక్కడ రూ.30లు అమ్ముతున్నారని, కాకరకాయ వంటివి కేజీ రూ.20లు ఉండగా, రూ.40 నుంచి రూ.50లు అమ్ముతున్నారని, కొత్తి మీర, పుదీనా వంటివి రూ.15లకు అక్కడ ఇసు్తుండగా ఇక్కడ మాత్రం రూ.30 నుంచి రూ.40కు అమ్ముతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దిన కూలీలు, మధ్యతరగతికి చెందిన వారు కూరగాయల ధరలు ఇష్టం వచ్చినట్లుగా ఉండటం వల్ల కొనలేకపోతున్నామని అంటున్నారు. ఒక టమాట మాత్రమే కేజీ రూ.15 నుంచి రూ.20లకు దొరుకుతుందని మిగతా అన్ని కూరగాయల ధరలు కూరగాయల మారె్కట్ నిర్వాహకులు తమకు ఇష్టం వచ్చిన రేట్లుపెట్టుకొని అమ్ము తుండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. స్థానిక అధికారులు రైతు బజార్లను ఏర్పాటు చేసి అక్కడ కూరగాయలను రైతులు నేరుగా అమ్ముకునేలా ఏర్పాటు చేసి మద్యదళారుల దోపిడిని అరికట్టి ధరల నియంత్రణపై చర్య తీసుకొని కూరగాయల ధరలను తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని కోరుతున్నారు.

## హుజూర్ నగర్ వార్త

## మున్సిపల్ పన్ను వసుళ్లలో జిల్లాలో నేరేడుచర్ల ప్రథమ స్థానం.



నేరేడుచర్ల ఏప్రిల్ 3 ప్రభాతవార్త

20242025 సంవత్సరానికి సూర్యాపేటజిల్లాలో నేరేడుచర్ల మున్సిపాలిటీ ఇంటి పన్నుల వసూళ్లలో 80.45!! సాధించి జిల్లా లో ప్రథమ స్థానం పొందడానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కి కమిషనర్ , డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రశంసా పత్రాన్ని గురువారం హైదరాబాదులో అందజేశారు, జిల్లాలో ప్రథమ స్థానం పొందడానికి సహకరించిన మునిసిపల్ అధికారులకు, సిబ్బందికి పట్టణ ప్రజల కు కమిషనర్ అశోక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రశంసా పత్రం అనుకున్న అశోక్ రెడ్డిని పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు అభినందించారు

## హుజూర్‌నగర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

- మహిళ కడుపులో పెరిగిన 7 కిలోల కణితి తొలగింపు



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

గత కొంతకాలంగా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతూ ఉన్న మహిళకు శస్త్ర చికిత్సచేసి 7 కేజీల కణితిని హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్‌వద్ద విష్ణు జనరల్ లాప్రోస్కోపిక్ ఆస్పత్రిలో తొలగించి వైద్య చికిత్స గురువారం నిర్వహించారు. డాక్టర్ అనంతు విష్ణువర్ధన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన సరోజన అనే మహిళ కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతూ పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన తగ్గకపోవడంతో తమ ఆస్పత్రికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయంలో మహిళకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించగా అండాశయం వద్ద 7 కిలోల కణితి ఉన్నట్లు గుర్తించినట్లుతెలిపారు. మహిళ కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి 7 కిలోల కణితిని పూర్తిగా తొలగించామని ప్రస్తు తం మహిళ సరోజన కోలుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన శిక్షణ పొందాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విద్యార్థులకు సరైన శిక్షణ, ప్రాక్టీస్ అవసరమని శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రమణారావు అన్నారు.గురువారం పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఐఎన్‌టిఎస్‌వో పరీక్షలో 2వ దశలో విజయం సాధించిన విద్యార్థులను టీచర్లతో కలిసి అభినందించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్షేత్రస్థాయి నుంచే పోటీ పరీక్షలతోపాటు ఒలంపియాడ్ వంటి టాలెంట్ పరీక్షలలో విజయం సాధించడానికి అవసరమైన తర్ఫీదు అందిస్తున్నామని అన్నారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఐఎన్‌టిఎస్‌వో పరీక్షల్లో మొత్తం 220మంది విద్యార్థులు పాఠశాల నుంచి పాల్గొని 189 మంది విద్యార్థులు విజయం సాధిం చారని తెలిపారు. ఇందులో మొదటి బహుమతి నిమిషకవి చరిత, రెండవ బహుమతి పోసాని మానస్ ప్రవీణ్, మూడవ బహుమతి చల్లా ధనుజ, హర్షిత లక్ష్మి, 4, 5వ బహుమతులతోపాటు 64 గోల్డ్ మెడల్స్‌తోపాటు 83 మంది మెరిట్ సర్టిఫికెట్లు, 8 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ప్రేమ్‌సాగర్,ఉపాధ్యాయులు ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, నాగకన్య, సాయికృష్ణ,రామకృష్ణారెడ్డి,మాల కొండయ్య,గోవర్ధన్,శ్రీనివాస్, నాగమల్లేశ్వరి, తే జస్విని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిపికార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్03,ప్రభాతవార్త:

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, జిపి కార్మికుల మండలఅధ్యక్షుడు షేక్ అసానిమియా డిమాండ్ చేశారు. గురువారం ఎంపీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య కి పలుడిమాండ్లతో కూడిన మెమోరండం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని చెప్పారని అన్నారు.అదికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్నా ఎన్నికలకు ముందు చెప్పినహామీలు అమలు చేయడంలో ,సమస్యలు పరిష్కరించటంలో విఫలమయ్యిందని ఆరోపించారు.కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,జిపి సిబ్బంది వేతనాలకు బడ్జెట్ కేటాయించి గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు,బకాయిలు చెల్లించి కార్మికులు పస్తులు లేకుండా చూడాలని కోరారు.మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత విదానాన్నే కొనసాగించాలన్నారు.అర్హులైన సిబ్బందికి ప్రమోషన్స్లు కల్పించి కారోబార్, బిల్‌కలెక్టర్లు సహాయ కార్యదర్శులు గా నియమించాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో జీపీ కార్మికులు వెంకటరెడ్డి ,నాగరాజు చలికంటి,శీను,నాగరాజు,షేక్ గౌస్ ,తురక నాగేశ్వరావు ,భూపాల్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎదలకు సేవలందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

గరిడేపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

సమాజంలోని పేదలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ వివిధ రకాలైన సేవా కార్యక్రమాలను చేయడమే లైన్స్ క్లబ్ లక్ష్యమని అ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి తెలిపారు. మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో గురువారం ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొనుగోడు గ్రామంలో పేదలకు ఉచితంగా బిపి షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని 80 మందికి పరీక్షలు నిర్వహించి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. బిపి షుగర్ బరువు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పూర్వాధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కీ త కనకయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, బసవ కోటేశ్వరరావు, ఆర్ ఎం పి మలికంటి శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా వృత్తి విద్యా కోర్స్ పరీక్ష

నడిగూడెం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

జిల్లాలో గురువారం జరిగిన పదవ తరగతి వృత్తి విద్యా కోర్సులు(అన్ని ట్రేడ్స్) వార్షిక పరీక్షకు 1155 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 1140 మంది విద్యార్థులు హాజరైనట్లు 15 మంది హాజరు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. అధికారులు రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రశాంతంగా పరీక్ష ముగిసింది. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పకడ్బందీ పరీక్షలు నిర్వహణకు చర్యలు తీసుకున్నారు.

## సన్న బియ్యం పంపిణీ



తుర్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజలకు సన్నబియ్యం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింలు, మెరుగు సత్యం, ఆకుల శ్రీనివాస్, పలుగుల జనార్దన్, చిన్నరాజు నవీన్, పలుగుల వెంకటేశ్వర్లు, గడ్డమీది వేణు, ప్రకాష్ ,మహేందర్, నరేందర్ ,కైలాష్ ,నారాయణ, ప్రశాంత్ ,సుజిత్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య ,పలుగుల సరిత ,రేషన్ డీలర్ నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



తుర్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఈనెల 6వ తేదీన నిర్వహిస్తున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను దేవాలయ నిర్మాణ దాత కోల ఆంజనేయులుకు గురువారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కొండాపూర్ గ్రామస్తులు అందజేశారు .ఈ కార్యక్రమంలో సింగం వెంకటేశం, గోనె జహంగీర్, కొంర్ర ముత్యాలు ,ధర్మారం యాదయ్య, ఒర్సు బిక్షపతి, మద్దూరి మల్లేశం, తుటి లచ్చయ్య కొన్నే కరుణాకర్, గోనే విజయ్, పల్లపు మహేందర్, పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా కొమురయ్య



మోటకొండూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా బుగ్గ కొమురయ్య ఎన్నికయ్యారు పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో మెజారిటీ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పార్టీ టౌన్ నూతన అధ్యక్షులుగా బుగ్గ కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మల్లేష్తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, ,డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు , భూమండ్ల శ్రీనివాస్ ,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, కాంబోజు నాగరాజు , బాల్ద రామక్రిష్ణ ,మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బోట్ల కవిత ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు మానస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి కంఠం గౌతమ్ రాజు, ,ఎత్తరి బాల్ రాజ్ ,మైనారిటీ నాయకులు ఎం డి లతిప్ ,గద్దం వెంకటేష్, భూమండ్ల ఇస్తారి ,రేగు అశోక్ ,వంగాల స్వామి, మోటే అంజయ్య ,లోడే మల్లేష్ , కట్కూరి రఘు, జీవులికపల్లి రాములు ,దయ్యాల పాండు ,బాల్ద శ్రీశైలం ,మరి కుక్కల మహేష్,గంధమల్ల స్వామి,జంపాల నరేందర్, బాల్ద రాజు ,బాల్ద విట్టల్ , వంగాల చంద్రమౌళి ,రేగు నర్సింహులు ,రేగు బాల్ రాజ్ ,బుగ్గ జనార్ధన్ ,బుగ్గ సత్యనారాయణ, భూమండ్ల శ్రీనివాస్ ,గద్దం శ్రీనివాస్, భూమండ్ల వెంకటేష్ ,దయ్యాల అంజయ్య ,వంగాల మల్లేష్, భూమండ్ల బుచ్చేందర్ ,రవిందర్ వంగపల్లి జహంగిర్ ,వంగపల్లి మల్లేష్ , బిరకాయల పరుశురాములు ,బుగ సిద్దులు, బాల్ద నాగమల్లేష్ , సంగు శేఖర్ రెడ్డి , బుగ్గ మహేష్ , వంతంగి ఉదయ్ గౌడ్, భువనగిరి నర్సింగ్ రావు ,వట్టిపల్లి మదు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

సన్న బియ్యం పంపిణీ చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగానూ చరిత్రలో నిలిచిపోయే విధంగా పథకం ఉందని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మలోతు చౌహన్ నాయక్ లు అన్నారు. గురువారంపుట్టగూడెం తండాలో రేషన్ షాప్ లో ఉచిత సన్న బియ్యం షాప్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు హర్షించదగ్గ విషయమని ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో బీజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఇలా తొండి వైఖరి చేసి ప్రజలను అయోమయం చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ కి దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేసేలా కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విటల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహా నాయక్, చందు నాయక్, సీతారాం నాయక్, భంగి నాయక్,జిలేందర్ నాయక్, హరి నాయక్,నాగేష్, వెంకటి సంతోష్,తిత్రి,హట్టి, డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి రాజనర్సింహను కలిసిన మహేష్ మాదిగ



రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, మంత్రి దామోదర రాజనర్సింహను, ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ గురువారం సంగారెడ్డిలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీను, బొందుగుల మాజీ ఎంపిటిసి కొమ్ము పాండు, ముక్క రవి ప్రకాష్, కొల్లూరి ప్రభాకర్, కొమ్ము ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ వేయింగ్ మిషన్లను పరీక్షించిన జిల్లా అధికారి



రాజపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాజపేటలోని పిఎసిఎస్ కేంద్రంలో వడ్ల కొనుగోలు కోసం సిద్ధంగా వున్న వేయింగ్ మిషన్ లను గురువారం జిల్లా తూనికలు కొలతలు అధికారి కందగట్ల వెంకటేశం పరీక్షి ంచారు. వేయింగ్ మిషన్లు అన్ని సరిగానే ఉన్నావని ధ్రువీకరించారు. ప్రతి ప్యాడీ సెంటర్లో వేయింగ్ మిషన్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని కొలతల్లో ఎలాంటి భేదాలు ఉండకూడదు అని వెంకటేశ్వర్లు చెప్పారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..

ఆలేరు ఏప్రిల్ 3 ప్రభాతవార్త

గోలనుకొండ సబ్‌స్టేషన్లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ ని(5ఎం వి ఏ నుండి 8ఎం వి ఏ) మరమతులు పనులు ఉన్న కారణంగా సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం గొలనుకొండ, మాటూరు, శార్దాజిపురం, అమ్మనబోలు, గ్రామ వినియోగదారులు ఉదయం 10.00 నుండి 17 .00గంటల వరకు మధ్యలో ఒక 4గ్రూప్ ఎల్ సీ తీసుకోనబడును. వినియోగదారులు సహకరించాలని ఏ ఈ వెంకటేష్ తెలిపారు




## దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం.



.ఆలేరు ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆలేరు కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. దొడ్డి కొమరయ్య 98 వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, గురువారం ఆలేరు పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తి ని, ప్రపంచానికి నిప్పు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేరు పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్,మండల అధ్యక్షులు బండ పర్వతాలు, పిక్క శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పత్తి వెంకటేష్, మల్లెల శ్రీకాంత్, గవ్వల నర్సింహులు,జెల్లీ నర్సింహులు,మంగ నర్సింహులు, దయ్యాల సంపత్,కుక్క సిద్దులు, కొన్నే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది



రాజపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్దులు, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్, సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన రైతు గడ్డమీది ఉప్పలయ్యకు సంబంధించిన పాడి ఆవు గురువారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. సుమారు 80,000 రూపాయల విలువైన ఆవు మృతి చెందడంతో రైతుకుటుంబ రోదిస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నమంటే వీరుల త్యాగాల ఫలితమే అని వారి త్యాగాలకి వెలకట్టలేనిదని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచిన్నప్పటికి తెలంగాణ ప్రాంతం నైజాం పాలను కింద ఉండేదని,అప్పట్లో ప్రజలు మహిళలు బయట తిరిగే పరిస్థితి లేదని,అట్టి సమయంలో ఎందరో మహానుభావులు నైజం అరాచక పాలనకు,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు. అట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో అప్పటి నల్గొండ నేటి జనగామ జిల్లా కడవేండి గ్రామంలో 19 సంవత్సరాలకే దొడ్డి కొమురయ్య పాలిత ప్రజలను వేధిస్తున్న భూస్వాములను, పెత్తందారులను ఎదురించి, బలహీన వర్గాల ప్రజల కోసం తొలి అమరుడైనాడు. స్వాతంత్రం కోసం ఎందరో



మహానుభావులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి స్వాతంత్రం సాధించారు.అలాంటి మహనీయుల చరిత్ర మనతోపాటు రాబోయే తరాలు తెలుసుకోవాలని వారి అడుగు జాడల్లో నడవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘం పెద్దలు వజ్జే వీరయ్య, డాక్టర్ రామ్మూర్తి, పోలేబోయిన నరసయ్య,పుల్లయ్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# చెన్నకేశవ స్వామికి పంచామృత అభిషేకం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ ꠰ ౖ చెన్నకేశవ స్వామి ఆలయం నందు గురువారం రోహిణి నక్షత్ర సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించి తదుపరి వస్త్రాలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.అర్చకులు మాట్లాడుతూ ప్రతి నెల రోహిణి నక్షత్రం రోజున పంచామృత అభిషేకం నిర్వహిస్తామని చెన్నకేశవ స్వామి వారు బావిలో వెలసినారు కాబట్టి ఇక్కడ స్వామికి అభిషేకం ఎంతో ప్రీతి అన్నారు.ప్రతి నెల రెండవ శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ,పౌర్ణమి ముందు వచ్చే శుక్ల పక్ష ఏకాదశి రోజున స్వామి వారి మాస కళ్యాణం ,ప్రతి శుక్రవారం పుష్పాలంకరణ సేవ,నెలలో 3వ ఆదివారం మూల మంత్ర హోమం నిర్వహించి భక్తులకు స్వామి వారి మంగళా శాసనములు భక్తులకు అందిస్తున్నాం అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి, అంకం భిక్షం , మహిళా భక్తులు ముడుంబై సారిక,మల్లీశ్వరి,సువర్ణ,అహల్య, విజయ లక్ష్మీ ꠰ ౖ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేనారెడ్డి,యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పాలకూర్ల రవికాంత్ గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర యూత్ కమిటీ,మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నేతృత్వంలో నిర్వహించిన మొదటి జిల్లా ఎగ్జిక్యూటివ్ యూత్ కాంగ్రెస్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కొప్పుల వేణారెడ్డి, పాలకూర్ల రవికాంత్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని యువత మరియు నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేసినట్టు తెలిపారు.సమాజంలో మార్పు రావాలంటే ముందుగా



యువత బలోపేతం కావాలి యువజన నాయకులు తాము ఉన్న గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలి యువతే ఈ దేశ భవిష్యత్తు.. అందుకే మీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలి అని సూచించారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతర చైతన్యం అవసరం ప్రజల మధ్య పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, పేద ప్రజలకు మద్దతుగా నిలవాలి యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు ప్రచారం చెయ్యాలన్నారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భావిస్తోంది. పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో అధిష్టానం పార్టీకి గత వైభవం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు అసెంబ్లీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల సంత వేలం



.నూతనకల్.. ఏప్రిల్ 03 ప్రభాత వార్త

మండల పరిధిలోని మిర్యాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారపు సంత వేలంపాటను గురువారం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి,మిర్యాల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పి. సునీత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20252026 సంవత్సరానికి గాను వేలంపాట నిర్వహించగా వేలంపాటలో అత్యధికంగా 12,63,000 రూపాయలు పాట పాడి గ్రామానికి చెందిన వేల్పుల లింగయ్య తండ్రి పాపయ్య సంత వేలం హక్కులను కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, తుంగతుర్తి ఇన్చార్జ్ సిఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పి ని కలిసిన సిఐ, ఎస్సైలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ పార్థసారధిని సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్సైలు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

# మృతుడు లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగం సుధాకర్ రెడ్డి

.నూతనకల్.. ఏప్రిల్ 03 ప్రభాత వార్త.



మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల యాక సాయిలు తనయుడు కారింగుల లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి గురువారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వీరబోయిన లింగయ్య యాదవ్, బంటు బద్రి, గ్రామ కాంగ్రెస్ నాయకులు మురళి,మడ్డి శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాల గ్రామాన్ని సందర్శించిన డిఎస్పి

.నూతనకల్.. ఏప్రిల్ 03 ప్రభాత వార్త.

సూర్యాపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పార్థసారథి గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, అసాంఘిక కార్య కళాపాలకు పాల్పడవద్దని అన్నారు.ప్రజలంతా చట్టాన్ని గౌరవించాలని,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించాలని అన్నారు. మిర్యాల గ్రామంలో ఈనెల 6న జరిగే శ్రీరామనవమి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.గ్రామంలోని

## సీసీ రోడ్లు పనులను పర్యవేక్షించిన నాగం సుధాకర్ రెడ్డి

నూతనకల్.. ఏప్రిల్ 03 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని జరుగుతున్నటువంటి సీసీ రోడ్ల పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం ఈ పనులను పరిశీలించడం జరిగిందని గ్రామాన్ని మండలాన్ని ఎమ్మెల్యే గారి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదులు గౌడ్ బంటు బద్రి లింగారెడ్డి గ్రామస్తులుపాల్గొన్నారు

## మృతుల కుటుంబానికి బియ్యం అందచేత

మాడుగులపల్లి, ఏప్రిల్ 03(ప్రభాత వార్త)

మండలంలోని ఇందుగుల గ్రామంలో కొద్ది రోజుల క్రితం



అనారోగ్యంతో మృతి చెందిన పందిరి లక్ష్మమ్మ, ఇండ్ల మణెమ్మ ల ఇరువురి కుటుంబాలకు చెందిన, కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు చెరి యాభై కిలోల బియ్యాన్ని అందించి ధాతృత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి. కార్యక్రమం లో, కాంగ్రెస్ నాయకులు బాల్నే ఇంద్రారెడ్డి, తాందరుపల్లి నాగరాజు, పందిరి దయాకర్, కల్లు జగన్ రెడ్డి, ఎస్ కే జానీ, పెరమల్ల నాగయ్య, కోడదల సైదులు, దాసరి సైదులు ు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

తుంగతుర్తి.ఏప్రిల్.3. (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ వైస్ ఛైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ ముస్లిం రాజు పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందని, దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లిం రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదేనన్నారు. ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ముత్యాల వెంకటేశ్వర్లు, లింగమల్లు, వీరబోయిన గంగరాజు, చిలుకల వెంకన్న, ఎండి అబ్దుల్, దాసరి శ్రీను,కోతి యాకన్న, ఉప్పుల శ్రీను, కొమ్ము జనార్దన్, బత్తుల జలేందర్, దాసరి శ్రీను, బొంకూరి నాగయ్య, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, చర్లపల్లి శంకర్, నారాయణదాసు వెంకన్న, అబ్దుల్, అక్కినపల్లి నరేష్, షేక్. హసేన్, రాము, కొండ పరుశ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్పీ ని సన్మానించిన పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

.నూతనకల్.. ఏప్రిల్ 03 (ప్రభాతవార్త)



నూతనంగా సూర్యాపేట జిల్లా డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి విచ్చేసిన డిఎస్పి పార్థసారధి ని గురువారం పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, మండల నాయకులు అనంతుల శ్రీను,గుణగంటి వెంకన్న,కనకటి పల్ల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ కుమార్, బంటు బద్రి,మిర్యాల ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు,నాయకులు వేల్పుల వెంకట మల్లు యాదవ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

తుంగతుర్తి.ఏప్రిల్ 3. (ప్రభాతవార్త)



భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి అమరజీవి దొడ్డి కొమురయ్య అని అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మట్టి పల్లి వెంకట్. ఉప్పుల నాగమల్లు. గోపగాని రమేష్. గోపగాని వెంకన్న. మల్లికార్జున్.శ్రీకాంత్. లాలూ నాయక్. లతీఫ్.తదితరులు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి

మాడుగులపల్లి, ఏప్రిల్ 03(ప్రభాత వార్త).



మండలం లోని ఇందుగుల గ్రామంలో, తిప్పర్తి (పిఎసిఎస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిప్పర్తి చైర్మన్ పాశం సంపత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ యాసంగి పంట సమృద్ధిగా పండిందని, అందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, ఎ గ్రేడ్ దాన్యానికి బోనస్ కుడా ప్రకటించిందని, రైతులు దాన్యం మంచి మ్యాచ్యూర్ వచ్చేవిదంగా చూసుకోవాలని, దళారులకు దాన్యం అమ్ముకునే అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని, ఎ గ్రేడ్ దాన్యానికి క్వింటా 2320 రూపాయలు గాను, సాధారణ దాన్యానికి 2300 గాను, సన్నరకం దాన్యానికి 500 బోనస్ ప్రకటించిదని, తేమ శాతం 17శాతం ఉండే విదంగా చుకోవాలని, ఈ అవకాశాన్ని చుట్టూ పక్కల ఉన్న గ్రామాల , రైతులు సద్వినియోగ పరచుకోవాలని మాట్లాడారు. కార్యక్రమం లో ఆయన వెంట మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు, కాంగ్రెస్ నాయకులు పి జె ఆర్, ఇందుగుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పందిరి యాదయ్య, కట్టా శ్రీనివాస్ రెడ్డి, బాల్నే ఇంద్రా రెడ్డి,పందిరి సతీష్, పందిరి కొండల్, కళ్ళు జగన్ రెడ్డి, తాన్డార్ పల్లి నాగరాజు, మొదలగు వారు పాల్గొన్నారు.




## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త



దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భూమి కోసం.. భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కసం మహిళలపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు నర్సింహా, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కంకల కృష్ణ, మండల అధ్యక్షులు కొండె శ్రీశైలం, కడగంచి చలమందరాజు, వల్లూరు బోగయ్య, బచ్చ మల్లేశం, నారి బాలరాజు, అచ్చిని కృష్ణ, కంకల శేఖర్, కొండె నరసింహా, బాలం బాలక్రిష్ణ, దోకె వెంకటేశం, నర్సింహా తదితరులున్నారు.

## తంగడపల్లి వాసి ఊదరి గణేష్‌కు ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్

చౌటుప్పల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన ఊదరి గణేష్ ఐఐసిటి నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ మేరకు గురువారం ప్రొఫెసర్ ఎస్పీ.సింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాగా డాక్టరేట్ పొందిన గణేష్ మాట్లాడుతూ ఐఐసిటి హబ్సీ గూడ క్యాంపస్‌లో గత ఐదేళ్లుగా పాలిమర్స్, ఫంక్షనల్ మెటీరియల్స్ అనే అంశాలపై పరిశోధన చేసి ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్ పిహెచ్.డి పట్టాలను పొందడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. తన ఎదుగుదలకు కృషి చేసిన అధ్యాపకులు, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాల్యం వెంకటాచలపతి

చౌటుప్పల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త



చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బాల్యం వెంకటాచలపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా రాపోలు వేణు(ఏకగ్రీవం), ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా జెల్లా రమేష్(ఏకగ్రీవం), లైబ్రరీ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్, కల్చర్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేగంటి జ్యోతి(ఏకగ్రీవం), కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్‌లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు కానుగుల వెంటకయ్య, బెన్నూరు రాధాకిషన్‌రావులు తెలిపారు.

# రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటయోధుడు శ్రీ దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన తొలి అమరుడని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. నేటి సమాజానికి దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చైతన్య స్ఫూర్తి దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. అరుణోదయ కళామండలి వ్యవస్థాపకులు విమలక్క మాట్లాడుతూ తెలంగాణ భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ప్రజల దుర్భరమైన పరిస్థితులను వారించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. . అతిథులకు జ్ఞాపికలు అందజేసి శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, విగ్రహ దాత పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్, గూడూరు మాజీ సర్పంచ్ లు మల్ల గారి భాగ్యలక్ష్మి ్మ శ్రీనివాస్, గడ్డం బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు పిట్టల అశోక్, టం టం జహంగీర్, విగ్రహ కమిటీ చైర్మన్ మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ, సోమ గోపాల్, సోమశంకర్, మండల కురుమ సంఘం అధ్యక్షులు సోమ ముత్యాలు, ఉపాధ్యక్షులు మంగ అశోక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, ప్రధాన కార్యదర్శి గుడే శ్రీశైలం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

మాడుగులపల్లి, ఏప్రిల్ 03ప్రభాత వార్త.



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పి. శ్రవణ్ కుమార్ తెలియచేశారు, మండల కేంద్రంలో (పాక్స్ )ప్యాడి పోక్యూర్ మెంట్ సెంటర్(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, తేమ శాతన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం వరి దాన్యం ఎ గ్రేడ్ రకానికి క్వింటాల్ కి రూ 2320 గాను, సాధారణ రకానికి రూ 2300 గాను కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియచేసారు. అంతే కాక తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాల్ కి 500 లు బోనస్ ప్రకటించడం జరిగిందని ఆయన తెలియచేశారు. కావున రైతులు కనీస మద్దతు ధర పొందాలంటే తప్పనిసరిగా నాణ్యత ప్రమనాలను పాటించాలని, తేమ శాతం 17 శాతం ఉండేవిధంగా, దాన్యం లో తాలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం. శివరాం కుమార్ గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు జి. శిరీష, రవీందర్ రావు, వేణుగోపాల్, పార్వతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యంకు స్వాగతం పలికిన నాయకులు

బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



శాసనమండలి ఎన్నికలో సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కు సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కారిక్రమానికి ఎం.ఎల్.సి నెల్లికంటి సత్యం హాజరైనారు. ఈ సందర్బంగా సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని బునాది గాని, కాలువ ధర్మారెడ్డి, కాల్వ పిల్లాయిపల్లి, కాల్వ బొల్లపల్లి కాల్వలకు, గంధ మల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు కావాల్సిన నిధులను మంజూరు చేయించి టెండర్లు పిలిచి వెంటనే పనులను ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. కొండపోచమ్మ కాలువ ద్వారా బొమ్మలరామారం మండలంలో రైతంగానికి సాగునీరు అందించాలని, శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, పేద ప్రజల కార్మికుల సమస్యలను లేవనెత్తి శాసనమండలిలో తమ వానిని వినిపించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎండీ ఇమ్రాన్, బీబీనగర్ మండల కార్యదర్శి కాషపాక దయాకర్, కళాకారుల గణేష్, యాకన్నా, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నీరా ఉత్పత్తుల ప్రాజెక్టును ప్రారంభించాలి

భువనగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :




నందనములో నిర్మించిన నీరా ప్రాజెక్టు ఉత్పత్తులను తక్షణమే ప్రారంభించాలని కల్లగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగి ర్ కృష్ణయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారంభువనగిరి సుందరయ్య భవన్ లో రంగ కొండల్ అధ్యక్షతన కల్లుగీత కార్మికుల సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరుకృష్ణయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాటి నీరా ఉత్పత్తుల పరిశ్రమ కోసం పోరాడి అప్పటి కాంగ్రెస్ హయాంలో నందనంలో నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమని సాధించుకోవడం జరిగిందన్నారు.. టిఆర్ఎస్ ప్రభుత్వంలో నందనం లో నీరా ప్రాజెక్టుని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఎనిమిది కోట్ల రూపాయలు కేటాయించి భవన నిర్మాణం చేపట్టిన మూడేళ్లుగా భవనం పూర్తయి సిద్ధంగా ఉన్నప్పటికిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన నీరా ప్రాజెక్టును ప్రారంభించడంలో నిరక్ష ్యల్ని చూపుతుందని ఆయన ఆరోపించారు. సాంప్రదాయ కల్లుగీత వృత్తిలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్ల నిధులు కేటాయించి సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 10న తెలంగాణ కల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నందనం నీరా ప్రాజెక్టుని వెంటనే ప్రారంభించి జిల్లాలోని గీతా కార్మికులకు పని కల్పించాలని కోరుతూ వందలాది మంది గీత కార్మికులతో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి జిల్లాలోని సొసైటీల అధ్యక్షులు గీతా కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి అశోక్ మండల సహాయ కార్యదర్శి కొండ అశోక్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీది సోములు మండలంలోని కల్లు గీతసొసైటీల అధ్యక్షులు గోద సాయిలు ,న్యాలపట్ల రాజు, అంతరి దానయ్య మచ్చ భాస్కర్,, న్యాలపట్ల బిక్షపతి, కమ్మగాని అంజయ్య ,బోయిని నరసింహ, సుర్వి కృష్ణ, వద్ది బాలరాజు, మెరుగు స్వామి, దంతూరి వెంకటేష్, మచ్చ శ్రీనివాస్, బోయిని అంజయ్య, తదితరులుపాల్గొన్నారు.

# బిఐఎస్ కేర్ యాప్ ద్వారా పిర్యాదు చేస్తే నష్ట పరిహారం


, భువనగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



భారత దేశంలో సుమారు 725 వస్తువుల ఉత్పత్తుల పై బిఐఎస్ అనుమతులు అవసరం ఉందని, ఏవైనా వస్తువుల నాణ్యత విషయంలో సమస్యలు వస్తే బిఐఎస్ కేర్ యాఫ్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని వినియోగదారుల ప్రతినిధి కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి లో ఆయన విలేకరులతో మా ట్లాడారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ గృహ ఉపకరణాలు, బంగారు, వెండి ఆభరణాలు, కొనుగోలు చేసేటప్పుడు వాటి నాణ్యత నియంత్రణ పద్ధతులు తెలుసుకొని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ప్రతి వస్తువు మీద బిఐఎస్, ఐఎస్ఐ, ఆగ్మార్క్, ఆల్ మార్క్ లలో ఏదోఒకటి ఉండాలని ఆయన సూచించారు. వినియోగదారులు బంగారు ఆభరణాలపై తప్పనిసరిగా ఆల్ మార్క్ ఉంటేనే కొనుగోలు చేయాలన్నారు. జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేసి, బిఐఎస్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు పత్రం అందజేత

మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మోత్కూర్ పట్టణంలో నూతనంగా వేసిన రోడ్డు మీద ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు సూచిక బోర్డులు, భారీ కేడ్లు, నిర్మించాలని బి ఆర్ఎస్ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు ప్రధానంగా పాత బస్టాండు, చెరువు కట్ట, ఎస్బిఐ బ్యాంకు వద్ద స్పీడ్ బ్రేకర్లు నిర్మించి భారీ కేడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, పురుగుల మల్లయ్య, చేతరాశి వెంకన్న, బోడ శ్రీను, మొరిగాల శీను, గుంటి దేవా, బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 3



మండలంలోని చెరువుగట్టు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను పెంపొందించడం, పాఠశాల పరిసరాలను నిరంతరం పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ తనవంతుగా 30 వేల రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకు పాఠశాలకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహాయం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గ్రామస్థులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఐక్యతతో సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రియల్ 5 న బాబు జగ్జీవన్ రాం జయంతి, ఏప్రియల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరుగుతుందని ఆ మహనీయులు అన్ని వర్గాలకి చెందిన వారని, వారు చేసిన కృషి వలన మనం పొందుతున్న ఫలాలు, హక్కులు మనం, మన తర్వాతి తరాలు తెలుసుకోవాలని తెలిపారు.తదుపరి పలు కుల సంఘ నాయకుల నుండి ఉత్సవ ఏర్పాట్లపై పలు సూచనలు సలహాలు చెప్పాలని అడగగా జయంతి ఉత్సవాలకి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉత్సాహ కమిటీలు ఏర్పాటు చేసి విగ్రహాలకి రంగులు వేయాలని,సూర్యాపేట పట్టణంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా జయంతి, వర్ధంతి ఉత్సవాలను జరపించాలని ,అలాగే జయంతి రోజు విద్యార్థులకి వ్యాచ రచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాలని, జయంతి వర్ధంతి రోజులలో సూర్యాపేట పట్టణంలో నిర్వహించే వేడుకలకి పెద్ద వేదిక ఏర్పాటు చేసి ఎవరెవరు పూల మాల వేసి నివాళులు అర్పించాలో ముందుగానే తెలియపర్చాలని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా మీ సూచనలు, సలహాలు అన్ని స్వీకరించి గతంకంటే ఘనంగా జయంతి ఉత్సాహాలు జరుపుకుందామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరరావు,డి టి డి ఓ శంకర్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు టి యన్ జి ఓ కార్యదర్శి శ్యామ్,వివిధ కుల సంఘం పెద్దలు శ్రీ రాములు, దశరథ, రాములు, జీడి బిక్షం,కోట గోపి, నవీన్, వీరస్వామి,రాజారావు, వినయ్, నాగయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పథకం దేశానికే అదర్శం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

సన్న బియ్యం పథకం దేశానికే అదర్శమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.గురువారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్,అన్నారం, యాద్గార్‌పల్లి, ఐలాపురం గ్రామాల్లోనిరేషన్‌షాపులో ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకడుపు నింపేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రేషన్‌కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తున్నందని అందుకు నిదర్శనమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ చౌకదారాల దుకాణంవినియోగదారులందరికి ప్రతి నెల యూనిట్‌కి అరు కిలోల చొప్పున పంపిణీ చేస్తుందన్నారు. దొడ్డ బియ్యం ద్వారా సాగిస్తున్నరేషన్ బియ్యం దందాలు అరికట్టేందుకు ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లకు పలు గ్రామాల్లోపూలు చల్లుకుంటూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి అరుణబలరాంనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బెదుదూరి వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్,సజ్జల అనంతరెడ్డి,రెమడాల శ్రీనివాస్, మచ్చా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ధాన్యం కొనుగోలు అయిన 48 గంటలలో రైతు ఖాతలో డబ్బులు జమ అయ్యేల చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో యాసంగి (202425) ధాన్యం కొనుగోళ్లపై జిల్లా లోని ఐకేపీ, మెప్మా , పి ఎ సి ఎస్ సిబ్బంది తో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లకు మద్దతు ధర రూ.2320 పై రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 127(దొడ్డ 73,సన్నాలు 54) కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 137(దొడ్డ 119,సన్నాలు 18) ,మెప్మా ఆధ్వర్యంలో 12 (దొడ్డ 11,సన్నాలు 1),ఎఫ్ పి ఓ 10 ( దొడ్డ 9, సన్నాలు 1) మొత్తం 286 కొనుగోలు కేంద్రాలు(దొడ్డ 212,సన్నాలు 74) ఏర్పాటు చేయటం జరుగుతుందని ఇంకా ఏమైనా అవసరం అనుకుంటే మరి కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గన్ని సంచుల నాణ్యత ముందుగానే పరిశీలించుకోవాలని ఏమైనా డ్యామేజ్ ఉంటే వెంటనే జిల్లా కేంద్రానికి తిరిగి పంపాలని అధికారులకి సూచించారు. గన్ని సంచులు రైతుల పొలాల వద్ద ఇవ్వరాదని కొనుగోలు కేంద్రాలలో వడ్లు తరలించిన రైతులకి మాత్రమే ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతులు సన్న రకం వడ్ల లో తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేవిధంగా చూసుకొని వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర రూ.2320 పై బోనస్ రూ. 500 పొందాలని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రోజు నుండి కొనుగోలు ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ కొనుగోలు విజయవంతం చేసి రాష్ట్రము లోనే జిల్లాకి మంచి పేరు తీసుకొని రావాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.వడ్లు కేంద్రానికి రాగానే తేమ శాతం నమోదు చేసి,రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. వరుస క్రమంలో రైతులకి గన్ని సంచులు ఇచ్చి ధాన్యాన్ని సంబంధిత మిల్లుకి ఎగుమతి చేయాలని వెంటనే ట్రక్ షీట్ జారీ చేసి డేటా ఎంట్రీ చేసి 48 గంటలలో రైతులకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గతంలో ఇష్టం వచ్చిన రైతులకి ముందుగా వడ్లు ఎగుమతి చేసారని,కొన్ని కేంద్రాలలో పై అధికారులకి చెప్పకుండా ఉప కేంద్రాలు ఏర్పాటు చేసారని, వడ్లు కొనుగోలు చేయకుండానే కొనుగోలు చేసినట్లు చూపించారని, బస్తాల తూకంలో తరుగులు తీశారని అలాంటి తప్పులు ఎవరైనా ఇప్పుడు చేస్తే వారిపై తప్పకుండ కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టు ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. రైతుల కొరకు కలెక్టరేట్ కార్యాలయం లో 24 శ్రీ 7 పని చేసేలా హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయటం జరుగుతుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ సెంటర్ కి కాల్ చేసి తెలియపర్చాలని వెంటనే సమస్య ని పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులతో,ఆర్డీఓ లతో తహసీల్దార్ లతో, ఎంపిడిఓ లతో, పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి అన్ని సెంటర్ లను ఆకస్మిక తనిఖీ లు చేపడతామని ఏమైనా అవకతకలు జరిగినట్టు తెలిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వి వి అప్పారావు, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, జిల్లా సహకార అధికారి పద్మ,మెప్మా పిడి రేణుక,ఎ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,ఎ డి ఎం బెనర్జీ, పి ఎ సి ఎస్ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




# పార్టీ అగ్ర నేతలను కలిసిన బీర్ల ఐలయ్య

భువనగిరి ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ లను ఎమ్మెల్యే ఢిల్లీలో కలిశారు. అగ్ర నేతలను కలిసిన బృందంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులున్నారు.

# సీతారామచంద్ర స్వామి దేవాలయంలో తలంబ్రాల తయారీ

చౌటుప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం తలంబ్రాల కలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సీతారాముల ఆశిస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని కోరుకుంటూ తలంబ్రాలు తయారు చేయడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్త మండలితో పాటు వెన్‌రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాఃఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, వర్కాల వెన్నెల రవిగౌడ్, కాంశెట్టి శ్రీదేవి, గుర్రం విమలమ్మ, చింతల విజయలక్ష్మీ, వర్కాల మంజుల, బొడ్డు నిర్మల, వీసం నిర్మల, గర్దాసు లక్ష్మీ, సింగిరెడ్డి రజిత, బద్దం స్వప్న, దాడి పద్మ, మంచికంటి రాజేశ్వరి, దాచెపల్లి లక్ష్మీ, ముటుకుల్లోజ శమంత, నీరజ, సురోజు రాణి, సువర్ణ లక్ష్మీ, అనూష, రమాదేవి, బొబ్బిళ్ల జ్యోతి, అనూష, కాంశెట్టి కావ్య, మామిడి వెంకటమ్మ, జోర్రిగల లక్ష్మీ, చింతల రాణి, ఉల్లగంటి లక్ష్మీ, జొన్నదల రమాదేవి, చొల్లేటి పద్మ, అశ్విని, వనం అర్చన, గడ్డిపాటి విజయలక్ష్మీ, జూకంటి రేవతి, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల రవి తదితరులున్నారు.

# ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి..

తుంగతుర్తి ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతతో యాసంగి పంటకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల పరిధిలోని సంగెమ్ గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము రైతులకు సాగునీరు ఇవ్వకపోవడంతో రైతులు వేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని అన్నారు.ప్రభుత్వ వెంటనే ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా సవ్యంగా సాగడం లేదని అన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు ఓ పక్క అమలు కాక, సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడం తప్ప మరొక పని లేదని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు మల్యాల రాములు, మాజీ ఎంపీటీసీ ఎలేజర్,జటంగి రవి,కడారి దాసు, మట్టిపల్లి వెంకట్, శ్రావణ్, వెంకన్న, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.